


Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్








సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 48 | ఆదివారం 13 జూలై 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




### ఇంధన స్విచ్‌లు

## ఆగిపోయాయి

### - సరఫరా నిలిచిపోయింది
### - అహ్మదాబాద్ విమానం దుర్ఘటనపై ఎఎఐబి ప్రాథమిక నివేదిక

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:

ఇంధన స్విచ్‌లు ఆగిపోవడంతోనే అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిందని ఈ ప్రమాదంపై నిర్వహించిన ప్రాథమిక నివేదిక స్పష్టం చేసింది. ఈ దుర్ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో(ఎఎఐబి) ప్రాథమిక నివేదికను శనివారం విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో పలు కీలక

2లో

### హామీ పథకాల వల్ల

## ఎవరూ సోమరితనం చెందలేదు

### - రాష్ట్ర అహల్యాబాయి మహిళా సంఘ్‌కు బెంగళూరులో భూమి : సిఎం సిద్ధరామయ్య

బెంగళూరు- సూర్య వాస్తవం:



మహిళా సాధికారత కోసం ప్రభుత్వం గృహలక్ష్మి, శక్తి యోజనతో సహా అనేక కార్యక్రమాలను రూపొందించి అమలు చేసింది. ఇది సమాజానికి మరియు మహిళలకు సాధికారత కల్పించిందని, ఎవరూ సోమరితనం చెందలేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ చర్యను సమర్థించారు. రవీంద్ర కళాక్షేత్రంలో జరిగిన రాణి అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తన ప్రభుత్వం అమలు చేస్తున్న హామీ పథకాల వల్ల ప్రజలు సోమరిపోతులుగా మారుతున్నారని కొందరు చెబుతున్నారని అన్నారు. వారు రాజకీయాల కోసం ఇలా చెబుతున్నారో లేక ఆయనతో ఉన్న శత్రుత్వం వల్ల ఇలా చెబుతున్నారో నాకు తెలియదు. హామీ పథకాల వల్ల ఎవరూ సోమరిపోలేదని ఆయన అన్నారు.

- మిగతా 2లో..



## 14న భూమికి తిరిగి రానున్న శుక్లా సహా వ్యోమగాములు

- భూమికి తిరిగి వచ్చాక వారం రోజులు క్వారంటైన్‌కు శుభాంశు శుక్లా
- కాలిఫోర్నియాలో ల్యాండ్ కాగానే క్వారంటైన్‌కు తరలింపు
- వారం రోజుల పాటు వారి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించనున్న ఇస్రో వైద్యులు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా భూమికి తిరిగి వచ్చిన అనంతరం వారం రోజుల పాటు క్వారంటైన్‌లో ఉండనున్నారు. యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన

- మిగతా 2లో..

## ఏపీలో 5 నగరాలకు 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు...

- విశాఖ, గుంటూరు, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి నగరాలకు అవార్డులు
- విశాఖకు 'మినిస్టీరియల్' అవార్డు
- పరిశుభ్రత అంశంలో అవార్డులు

అమరావతి- సూర్య వాస్తవం




ఏపీలోని 5 నగరాలు 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ ఏడాది 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి నగరాలు పరిశుభ్రత విషయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. ఇందులో విశాఖ నగరానికి' స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్' అవార్డు దక్కగా... విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు 'స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్' కేటగిరీలో ఎంపికయ్యాయి. రాజమండ్రి నగరం రాష్ట్రస్థాయి మినిస్టీరియల్ అవార్డుకు ఎంపికైంది. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించే ఈ సర్వేలో పట్టణాల్లోని పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పౌరుల సహకారం, స్థిరమైన పరిష్కారాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. విశాఖపట్నం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నగరాల పౌరులను, స్థానిక సంస్థలను అభినందించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రాష్ట్రంలో పరిశుభ్రతపై అవగాహనను మరింత పెంచేందుకు దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

### 15, 16వ తేదీల్లో

## సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

### - ఢిల్లీలో సీఎం చంద్రబాబు రెండ్రోజుల పర్యటన
### - కేంద్రమంత్రులతో భేటీలు - రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ - ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక

అమరావతి- సూర్య వాస్తవం



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు

- మిగతా 2లో..



## జమ్మూ కాశ్మీర్‌లో లోయలో పడిన కారు

### - ఐదుగురు మృతి

శ్రీనగర్- సూర్య వాస్తవం:

జమ్మూ కాశ్మీర్‌లోని రాంబన్ జిల్లాలోని ఒక కారు అదుపుతప్పి 600మీటర్ల లోతు గల లోయలో పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా, ఒకరు గాయపడ్డారు. శుక్రవారం సాయంత్రం ఉఖ్రాల్ పోగల్ పారిస్తాన్ ప్రాంతంలోని సేనబాటి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికుల్లో ఒకరైన తౌకీర్ అహ్మద్ (20) అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన మిగిలిన ఐదుగురిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికులు

- మిగతా 2లో..

### రాష్ట్రంలో చంద్రబాబు

## నిరంకుశ పాలన సాగుతోంది

- 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.. వాళ్ల అరెస్ట్ చూపించలేదు... కోర్టులో ప్రవేశపెట్టలేదు: జగన్
- చట్ట ప్రకారం నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోంది
- సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారని మండిపాటు



అమరావతి- సూర్య వాస్తవం

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని నులిమేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామికమైన ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు నిరంకుశ పాలనలో ప్రజల హకులు అణచివేయబడుతున్నాయని

- మిగతా 2లో..

### అనుమతులు లేకుండా

## యూనివర్సిటీ ప్రారంభించడం తప్పు

- వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల సమస్యలపై షర్మిల ఆందోళన
- సీఓఏ అధికారులను కలిశానని షర్మిల వెల్లడి
- సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతామని స్పష్టీకరణ



విజయవాడ- సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు. "కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఇంధన స్విచ్‌లు
# ఆగిపోయాయి

(మొదటిపేజీ తరువాయి)

విషయాలు వెల్లడించింది. 'విమానం టేకాఫ్ అయిన సెకను వ్యవధిలోనే రెండు ఇంధన కటాఫ్ స్విచ్‌లు ఆఫ్ అయ్యాయి. దీంతో రెండు ఇంజిన్లు గాలిలోనే ఆగిపోయాయి. రెండు స్విచ్‌లు ఒకేసారి ఆఫ్ అవడంతో ఇంధన సరఫరా నిలిచిపోయింది. ఫ్యూయల్ కట్‌ఆఫ్ స్విచ్‌లు.. రన్ నుంచి కటాఫ్ మోడ్‌లోకి వెళ్లిపోయాయి. అది కేవలం సెకన్‌లోనే జరిగింది. దీంతో ఇంజిన్లు గాలిలోనే నియంత్రణ కోల్పోయాయి' అని ఎఎఐబి నివేదిక పేర్కొంది. ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను పూర్తిగా పరిశీలించామని, అలాగే, విమానానికి సంబంధించి రెండు ఇంజిన్లను వెలికితీసి, భద్రపరిచినట్లు పేర్కొంది.

ప్రమాదానికి ముందు విమానంలో ఫ్యూయెల్, బరువు సైతం పరిమితుల్లోనే ఉన్నాయని తెలిపింది. అలాగే, విమానంలో ప్రమాదకరమైన వస్తువులు ఏవీ లేవని వెల్లడించింది. రెండు ఇంజిన్లు ఒకేసారి ఆగిపోవడంతో విమాన ప్రయాణ వేగం, ఎత్తులో శీఘ్ర మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపింది. అలాగే, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని, విమానంపై దాడి జరిగినట్లు చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది.

కాక్‌పిట్ ఆడియో సంభాషణల ప్రకారం ఇంధన స్విచ్‌ను ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్ మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఎటిసి) స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఈలోపే విమానం కూలిపోయిందని పేర్కొంది. విమానం కేవలం 32 సెకన్లు మాత్రమే గాలిలో ఎగిరింది. రన్‌వేకు 0.9 ఎన్‌ఎం దూరంలో విమానం కూలి ఓ హాస్టల్‌పై పడింది. ఈ ప్రమాదానికి పక్షి ఢకొట్టడం కానీ.. వాతావరణ సంబంధిత సమస్యలు కారణం కాదని నివేదిక తెలిపింది.

## 15, 16వ తేదీల్లో
# సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

## రాష్ట్రంలో చంద్రబాబు
# నిరంకుశ పాలన సాగుతోంది

(మొదటిపేజీ తరువాయి)

దుయ్యబట్టారు. చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని జగన్ మండిపడ్డారు. "గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు పెట్టారు. రామగిరిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లినప్పుడు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు పెట్టారు. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళితే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్ట్ చేశారు. పల్నాడులో పోలీసు వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళితే ఐదు కేసులు నమోదు చేశారు. 131 మందికి నోటీసులు జారీ చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళితే ఐదు కేసులు పెట్టి 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారని జగన్ మండిపడ్డారు. వారిని అరెస్ట్ చేసినట్టు చూపించలేదని, కోర్టులో హాజరుపరచలేదని అన్నారు. తన ప్రతి పర్యటనలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రైతులను రానీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం సరికాదని అన్నారు.

## అనుమతులు లేకుండా
# యూనివర్సిటీ ప్రారంభించడం తప్పు

(మొదటిపేజీ తరువాయి)

అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# జమ్మూ కాశ్మీర్‌లో లోయలో పడిన కారు

(మొదటిపేజీ తరువాయి)

ముహమ్మద్ రఫీక్ (40), అబ్దుల్ లతీఫ్ (40), అజాజ్ అహ్మద్ (20) ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించారు. ప్రయాణీకుడు షకీల్ అహ్మద్ (24) ఈ ఉదయం శ్రీనగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. గాయపడిన యావర్ అహ్మద్ (25) పరిస్థితి విషమంగా ఉంది. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఈ ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి, మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయం అందిస్తామని కూడా వారు ప్రకటించారు. మృతుల బంధువులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు, గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున సహాయం అందించనున్నట్లు రాంబన్ డిప్యూటీ కమిషనర్ మహ్మద్ అలియాజ్ ఖాన్ తెలిపారు.

## హామీ పథకాల వల్ల
# ఎవరూ సోమరితనం చెందలేదు

(మొదటిపేజీ తరువాయి)

ఏదైనా సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటే అది గొప్ప విజయం. రాష్ట్ర అహల్యా బాయి హోల్కర్ మహిళా సంఘం చాలా విజయవంతమైంది. యల్లమ్మ మరియు దీని కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరూ అభినందనలకు అర్హులు. రాష్ట్ర అహల్యా బాయి మహిళా సంఘానికి బెంగళూరులో భూమి ఇవ్వబడుతుందని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నానని ఆయన అన్నారు. 20 సంవత్సరాలు అధికారంలో ఉండి, తన సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికి అవసరమైన అన్ని అర్హతలను అభివృద్ధి చేసుకున్నప్పటికీ, రాణి అహల్యాబాయికి తన సామ్రాజ్యాన్ని విస్తరించాలనే కోరిక లేదు. పూర్తి ఖజానా ఉన్నప్పటికీ, ఆమె సరళమైన జీవితాన్ని గడిపింది మరియు స్థిరమైన పాలన మరియు అభివృద్ధిపై ఎక్కువ దృష్టి పెట్టిందని చెప్పబడింది. బాల్య వివాహాలను అంతం చేయడం ద్వారా సామాజిక మార్పులో రాణి అహల్యా బాయి కూడా ప్రధాన పాత్ర పోషించింది. లౌకిక మనస్తత్వం కలిగిన అహల్యా బాయి, ఇప్పటికే కులాంతర వివాహాలు చేసుకున్నందుకు ప్రశంసలు అందుకుంది. బాలికలు 100 శాతం మార్కులు పొందడంలో ముందున్నారు, బాలికలు సైన్యంలో మరియు అంతరిక్షంలో పనిచేస్తున్నారనే వాస్తవం మహిళా తరగతి పురోగతికి ప్రతీక. విద్య-సంస్థ-పోరాటం అనేది దోపిడీకి గురైన కులాలు మరియు వర్గాలకు అంబేద్కర్ ఇచ్చిన మంత్రం. శూద్రులు మరియు మహిళలు అక్షరాస్యత సంస్కృతికి దూరమయ్యారు. కానీ అంబేద్కర్ కారణంగా, శూద్రులు మరియు మహిళలు నేర్చుకునే అవకాశం లభించింది. మన రాజ్యాంగం ఇచ్చిన తప్పనిసరి విద్యా చట్టం దీనికి సహాయపడిందని ఆయన అన్నారు.

గొర్రెల కాపరులకు అక్షరాలు నేర్పించరని, మరి వారికి ఎందుకు చదువు చెప్పాలి అని మా అమ్మమ్మ చెప్పేది? కానీ, నేను పాఠశాలకు వెళ్లి, న్యాయ పట్టా పొంది, ముఖ్యమంత్రిని అయ్యాను. నేను పాఠశాలకు వెళ్లి, విద్యను పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే, నేను ఆవులు, గొర్రెలను మేపేవాడిని. అందువల్ల, రాణి అహల్యా బాయి విద్యా విప్లవం ఈ మహిళా సంస్థతో సహా అందరికీ ప్రేరణగా మారింది.

# విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు

- హైదరాబాదులోని నల్సార్ లా యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవం
- ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్
- విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ మాత్రమేనని వెల్లడి
- భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని ఉద్ఘాటన



హైదరాబాద్ - సూర్య వాస్తవం

హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్ పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో న్యాయరంగంలోకి ప్రవేశిస్తున్న యువ న్యాయవాదులకు మరియు విద్యార్థులకు కీలక సలహాలు ఇచ్చారు. విదేశీ డిగ్రీల కోసం అప్పులు చేయవద్దని న్యాయ విద్యార్థులను మరియు వారి కుటుంబాలను ఆయన హెచ్చరించారు, భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని నొక్కి చెప్పారు. విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ అని, ఒకరి ప్రతిభ వారి పని ద్వారా నిరూపించు కోవాలని ఆయన అన్నారు. విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలపై అప్పుల భారం మోపవద్దని ఆయన సూచించారు. న్యాయ వృత్తిలో అంకితభావం మరియు ప్రజాసేవ యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు.

ఇక, నేడు న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో హైలైట్ చేశారు, భారతదేశం వివిధ న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, న్యాయవాదులు మరియు న్యాయ సేవలో ఉన్నవారు అందరి మాటలను జాగ్రత్తగా వినడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఉపయోగించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, దీనిని సరిగ్గా ఉపయోగించుకుంటే తీర్పులను వేగంగా అందించడంలో సహాయపడుతుందని సీజేఐ తెలిపారు.

## దేవనహళ్లి భూసేకరణ
# వ్యతిరేక పోరాటంలో చీలిక

- 449 ఎకరాల భూమి ఇవ్వడానికి రైతులు ముందుకు
- న్యాయ నిపుణులతో సీఎం చర్చ
- రైతు నాయకులతో సీఎం సిద్ధరామయ్య



బెంగళూరు- సూర్య వాస్తవం:

దేవనహళ్లి తాలూకాలోని చన్నరాయపట్నం హొబ్లి రైతు హోరట సమితి శనివారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి 449 ఎకరాల భూమిని అందించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ ఒక వినతిపత్రం సమర్పించింది.

దేవనహళ్లి తాలూకాలోని చన్నరాయపట్నం హొబ్లిలోని 13 గ్రామాల్లో 1,777 ఎకరాల భూమిని సేకరించ డాన్ని వ్యతిరేకిస్తూ జరుగుతున్న పోరాటంలో చీలిక ఏర్పడింది. దేవనహళ్లి తాలూకా, చన్నరాయ పట్నం హొబ్లికి చెందిన చన్నరాయపట్నం హొబ్లి రైతు హోరట సమితి శనివారం ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యను కలిసి, కేఐఏడీబీ భూమిని సేకరించడాన్ని వ్యతిరేకిస్తూ రైతులు గత 1,200 రోజులుగా నిరసన తెలుపుతున్నారని, కానీ ఇప్పుడు 449 ఎకరాల భూమిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొంటూ ఒక వినతిపత్రం సమర్పించారు. సేకరించిన ప్రతి ఎకరాకు రూ.3.50 కోట్లు నిర్ణయించాలి. భూమి కోల్పోయిన రైతుల పిల్లలకు వారి చదువుల ప్రకారం ఉపాధి కల్పించాలి.

ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రీన్ జోన్ గా మార్చకూడదు. గ్రామం చుట్టూ ఉన్న మిగిలిన భూములను పసుపు జోన్ గా మార్చాలనే షరతు విధించారు. తరువాత, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భూసేకరణ ప్రక్రియపై న్యాయ నిపుణులతో ప్రాథమిక సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబం ధించి అనుకూల, వ్యతిరేక రెండు వర్గాలు ఉన్నాయి, దీనిపై ఏకాభిప్రాయ వైఖరిని తీసుకోవడం గురించి సమావేశంలో చర్చించారు. భూసేకరణ ప్రక్రియలో తుది నోటిఫికేషన్ సందర్భంలో డీనోటిఫికేషనపై న్యాయ నిపుణులతో చర్చలు జరిగాయని, ఇందులో రైతులకు తిరిగి మంజూరు చేయడానికి భూమి ఇవ్వాల్సి ఉంటుందని వర్గాలు వెల్లడించాయి.

## 14న భూమికి తిరిగి రానున్న
# శుక్లా సహా వ్యోమగాములు

(మొదటిపేజీ తరువాయి)

శుభాంశు శుక్లా, ఆయనతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు ఈ నెల 14న భూమికి తిరిగి రానున్నారు. జులై 15న కాలిఫోర్నియా తీరంలో వారు ల్యాండ్ కాగానే వారిని ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. వ్యోమగాములు అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించినందున భూవాతావరణానికి వారి శరీరాలు అలవాటు పడేందుకు వీలుగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వారం రోజుల పాటు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారు. అంతేకాకుండా, అంతరిక్షంలో వ్యోమగాముల శరీరాలపై పడిన ప్రభావాన్ని కూడా వైద్యాధికారులు అధ్యయనం చేయనున్నారు.

## సంపాదకీయం

# మళ్లీ తెరపైకి త్రిభాష వివాదం

మహారాష్ట్రలో భాషా వివాదం దుమారం రేపుతోంది. ఇటీవల ఓ స్థానిక చిరు వ్యాపారి మరాఠీ మాట్లాడేందుకు నిరాకరించడంతో అతనిపై మహారాష్ట్ర నవ నిర్మాణ సేన కార్యకర్తలు దాడి చేసిన సంగతి తెలిసిందే. దీంతో అక్కడి స్థానిక వ్యాపారులు ఆందోళనలు చేపట్టారు. దీనికి నిరసనగా రాజ్‌థాక్రే ఆధ్వర్యంలోని కార్యకర్తలు థానేలో నిరసన ప్రదర్శనలు చేపట్టగా.. వాళ్లని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కూడా దీనిపై స్పందించారు. ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. కార్యకర్తలు నిరసన చేసేందుకు పోలీసులు ఓ మార్గాన్ని కేటాయించారని చెప్పారు. కానీ వాళ్లు వినకుండా వేరే మార్గంలో వెళ్లడంతోనే పోలీసులు అడ్డుకున్నట్లు స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని మరాఠీ, ఇంగ్లీష్ మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో హిందీ మూడో బోధన భాషగా ఆ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రెండు ఉత్తర్వులను తిరిగి వెనక్కు తీసుకున్నప్పటికీ, భాషా వివాదం తీవ్రంగా కొనసాగుతూనే ఉంది. అయితే రాష్ట్రప్రభుత్వం త్రిభాషా విధానాన్ని అధ్యయనం చేయడానికి ప్రఖ్యాత ఆర్థికవేత్త డాక్టర్ నరేంద్ర జాదవ్ నేతృత్వంలో కమిటీని నియమించింది. ఈ పాఠశాలల్లో మూడో భాషగా హిందీని తప్పనిసరి చేస్తూ ఏప్రిల్ 16న మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ విద్యావిధానం (ఎన్‌ఇపి) 2020 నిబంధనల ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేసినట్టు వివరించింది. 'ప్రస్తుతం రాష్ట్రంలో ఇంగ్లీష్, మరాఠీ మాధ్యమ పాఠశాలల్లో గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 4 వరకు రెండు భాషల విద్యావిధానం కొనసాగుతోంది. అయితే రాష్ట్ర విద్యా విధాన 2024 రూపకల్పన ప్రకారం అన్ని పాఠశాలల్లో హిందీని తప్పనిసరి మూడో బోధన భాషగా గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 4 వరకు అమలు చేస్తున్నాం' అని ఆ ఉత్తర్వు పేర్కొంది.ఇప్పటివరకు రాష్ట్రంలో ఇంగ్లీష్, మరాఠీ మీడియం స్టేట్ బోర్డ్ స్కూళ్లలో గ్రేడ్ 5 లోనే మూడో భాష బోధన అమలవుతోంది. ఇతర మీడియం స్కూళ్లలో ప్రాథమిక విద్యలో త్రిభాష విద్యావిధానం ఇప్పటికే అమలవుతోంది. ఈ విధమైన ప్రభుత్వ నిర్ణయంలో రెండు కారణాలపై వ్యతిరేకత భారీ స్థాయిలో చెలరేగింది. మొదటిది ప్రాథమిక పాఠశాలల్లో గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 5 వరకు మూడో భాషా బోధన రుద్ద కూడదు. రెండోది హిందీని విధింప చేయడం. ప్రాంతీయ భాషా సమాజాలు, విద్యావేత్తలు, పౌరసమాజ సభ్యులు, ప్రఖ్యాత సాహితీ వేత్తలు హిందీని బలవంతంగా రుద్దడంపై తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. ఇది మహారాష్ట్ర సంస్కృతిపై పెత్తనం చెలాయించే ప్రయత్నమే అని ధ్వజమెత్తాయి. తక్షణం దీన్ని రద్దు చేయాలని కోరుతూ మహారాష్ట్ర ప్రభుత్వ స్వంత భాషా కమిటీ ప్రభుత్వానికి లేఖరాసింది.ప్రాథమిక పాఠశాలల్లో త్రిభాష బోధన విధానాన్ని పిల్లలపై బలవంతంగా ఎందుకు రుద్దుతున్నారని, అలాగే హిందీని ఎందుకు విధిస్తున్నారని విద్యానిపుణులు ప్రశ్నిస్తున్నారు. హిందీ, హిందూ, హిందుస్థాన్ సిద్ధాంతాన్ని బలవంతంగా అమలు చేయడానికి ఆర్‌ఎస్‌ఎస్ ప్రణాళిక అని విమర్శిస్తున్నారు. మహారాష్ట్రలోని మరాఠీలు తమ భాష, సంస్కృతి ఉనికికి ఎక్కడా ఎలాంటి నష్టం రాకూడదని గట్టిగా ఎదిరిస్తున్నారు. భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్నిర్మాణం కోసం ఉద్యమం సాగిన తరువాత ఇప్పుడు మహారాష్ట్రలో జరుగుతున్న ఉద్యమం చారిత్రాత్మకమైనదని చెప్పవచ్చు. హిందీని బలవంతంగా రుద్దడంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా యావత్ రాష్ట్రం నిలబడిందని మరాఠీ అభ్యాస్ కేంద్ర అధినేత దీపక్ పన్వార్ పేర్కొన్నారు. తీవ్రమైన వ్యతిరేకత రావడంతో ప్రభుత్వ తీర్మానాన్ని సవరిస్తామని, హిందీ తప్పనిసరి కాదని మహారాష్ట్ర విద్యామంత్రి దాదా భూసే ప్రకటించవలసి వచ్చింది. జూన్ 17న ప్రభుత్వం తీర్మానాన్ని సవరించింది. పాఠశాలల్లో హిందీ సాధారణ భాష అని పేర్కొంది. విద్యార్థులు తమ మూడో భాషగా దేశంలోని ఏ భాషనైనా నేర్చుకోవచ్చని స్పష్టం చేసింది. అయితే కనీసం 20 మంది విద్యార్థులైనా కలిసి డిమాండ్ చేయడం తప్పనిసరి నిబంధనగా సూచించింది. హిందీ కాకుండా దేశంలో మరే భాషనైనా నేర్చుకుంటామని కనీసం 20 మంది విద్యార్థులైనా కలిసివస్తే వారికి ఆ భాషా ఉపాధ్యాయుడ్ని ప్రభుత్వం అందుబాటులో ఉంచుతుందని లేదా ఆన్‌లైన్ ద్వారా నేర్చుకునే నిబంధన అమలు చేస్తుందని సవరించిన ప్రభుత్వ తీర్మానం పేర్కొంది. ఈ హిందీ భాషా వివాదం రాజ్ థాకరే మహారాష్ట్ర నవనిర్మాణ సేనకు రాజకీయంగా ఒక ఊపునిచ్చింది. ఇది ఆర్ఎంఎస్ సిద్ధాంతపరమైన భాషా దురభిమానంగా విమర్శించింది. 'మనమంతా హిందువులం. హిందీలం కాం' అని రాజ్ థాకరే వ్యాఖ్యానించారు. అంతేకాకుండా గత ఇరవై ఏళ్లుగా ఎడమొగం పెడమొగంగా దూరంగా ఉంటున్న థాకరే సోదరులు ఏకం కావడానికి దారిచూపించింది.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించి ఆందోళన చేపట్టడానికి సోదరులిద్దరూ చేతులు కలిపారు. ఉమ్మడిగా ర్యాలీలు నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ కూడా ప్రభుత్వ నిర్ణయానికి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో గ్రేడ్ 4 వరకు హిందీని రుద్దకూడదని స్పష్టం చేశారు. ఇది మహారాష్ట్ర సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటున్న మహాయుతి వర్గం ఏక్‌నాథ్ షిండేను ఇరకాటంలో పడేసింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళన వ్యక్తం చేయడం షిండేకు ఇష్టపడడం లేదు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న సమయంలో ఈ భాషా వివాదం రాజకీయ పరిణామాల్లో మార్పు తీసుకురావచ్చు. అయితే మహారాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 16, జూన్ 17న జారీ చేసిన వివాదాస్పద ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది.ఈ కమిటీ కూడా మూడో భాష ఉండకూడదని ప్రభుత్వానికి సూచించింది. మరోవైపు దీనికి తీవ్ర వ్యతిరేకత రావడంతో చివరికీ ప్రభుత్వం ఈ త్రిభాష విధానం అమలును రద్దు చేసింది. ప్రభుత్వం ఇలా వెనక్కి తగ్గడంతో గత శనివారం ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే సోదరులు కలిసి ముంబైలో విక్టరీ పరేడ్‌ను నిర్వహించారు. మరోవైపు రాష్ట్రంలో భాషకి సంబంధించిన వివాదాలు చెలరేగాయి. ఓ చిరు వ్యాపారి మరాఠీ మాట్లాడేందుకు నిరాకరించడంతో ఇటీవల మహారాష్ట్ర నవ నిర్మాణ సేన కార్యకర్తలు అతనిపై దాడికి దిగారు. దీంతో స్థానిక వ్యాపారులు దీనిపై నిరసన చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ తాజాగా ఎంఎన్ఎస్ కార్యకర్తలు కూడా నిరసనలు చేయడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదిలాఉండగా ఇటీవల తమిళనాడు ప్రభుత్వం కూడా త్రిభాషా విధానాన్ని వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. హిందీని తమపై బలవంతగా రుద్దుతున్నారని.. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో అమలు చేసేది లేదని స్పష్టం చేసింది.

# రచ్చగా మారుతున్న మామిడి ధర



**తిరుపతి – సూర్య వాస్తవం**

మామిడి ధర.. ఇప్పుడు రచ్చగా మారింది. ఏపీలో రాజకీయాన్ని రంజుగా మార్చింది. మద్దతు ధర అందకపోవడంతో రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ రంగు పులు ముకుంది. ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది మామిడి ధర పతనానికి అసలు కారణమేంటి. మామిడి రైతుకు ఎందుకింత కష్టం వచ్చిందన్న దానికంటే మ్యాంగో ఫైట్ చేస్తున్న పొలిటికల్ పార్టీలదే పెద్ద సమస్యగా మారింది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు ఉన్నట్లే? చిత్తూరు జిల్లాలో మామిడి రైతాంగం కష్టాలకు బోలెడన్ని కారణాలు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా మామిడి ధరలు పతనం కావడంతో కంటతడి పెడుతున్న రైతాంగం పండిన పంటను అమ్ముకోవడానికి నానా అగచాట్లు పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణంతో పాటు ఈ ఏడాది దిగుబడి అమాంతంగా పెరగడంతో మామిడి కొనేవారు కరువయ్యారు. దీంతో మద్దతు ధర కోసం రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ అస్త్రంగా మారింది. అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోగా రైతుకు మాత్రం తీపి పంట చేదుగానే మిగిలిపోయింది. అసలు ఈ ఏడాది ఎందుకు మామిడి రైత కు ఎప్పుడూ లేనంత కష్టం వచ్చిందన్న విషయాలను ఆరా తీస్తే అనేక కారణాలు వెలుగు చూస్తున్నాయి.చిత్తూరు జిల్లాలో మామిడి సాగు విస్తీర్ణం, దిగుబడిపై ఉద్యానవన శాఖ ఇస్తున్న లెక్కలను పరిశీలిస్తే కారణాలు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో 56 వేల హెక్టార్లలో మామిడి సాగు జరగా ఈ ఏడాది దిగుబడి 8.40 లక్షల టన్నుల మామిడి దిగుబడి జరిగింది. గతేడాది 56 వేల హెక్టార్ల లోనే మామిడి సాగు ఉండగా దిగుబడి మాత్రం దాదాపు 3.35 లక్షల టన్నులు దిగుబడి వచ్చింది.

అంటే గతేడాది హెక్టార్‌కు 6 టన్నుల మామిడి దిగుబడి రాగా, ఈ ఏడాది హెక్టారు కు 15 టన్నుల మామిడి దిగుబడి అయింది. రైతు ఊహించనంత దిగుబడి రావడానికి వాతావరణ పరిస్థితులు కూడా ఏడాది అనుకూలించాయి. మరోవైపు ఏప్రిల్ మే వరకు వర్షాలు రావడంతో మామిడి సైజు విపరీతంగా పెరిగింది. మామూలుగా 350 నుంచి 400 గ్రాముల బరువు తో దిగుబడి వచ్చే మామిడి ఈ ఏడాది 700 నుంచి 750 గ్రాముల వరకు కాయ సైజు పెరిగింది. దీంతో హెక్టారుకు రెండింతల నుంచి మూడింతల దాకా దిగుబడి పెరిగింది.ఇక మామిడి ధర విషయంలోనూ గతేడాదికి ఏడాది ధరకు ఎంతో వ్యత్యాసం ఉంది. గతేడాది టన్ను తోతాపూరి మామిడి రకం రూ. 22 నుంచి 26 వేల దాకా రైతులకు లభించింది. అయితే ఈ ఏడాది టన్ను ధర రూ. 10 వేలు కూడా అందరి పరిస్థితి నెలకొంది. పల్ప్ పరిశ్రమలు టన్నుకు రూ. 6 వేల దాకా ఇస్తుంటే ప్రభుత్వం ప్రోత్సాహక ధరగా టన్నుకు రూ.4 వేలు చెల్లిస్తోంది. ఈ లెక్కన టన్ను తోతాపూరి మామిడి కి రూ. 10 వేలు ధర దక్కుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే చిత్తూరు జిల్లాలో మార్కెట్ యార్డ్‌ల వద్ద ర్యాంప్‌లు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్న వ్యాపారులు టన్ను ధర రూ.3 వేలకు మించి ఇవ్వక పోవడంతో రైతుకు గిట్టుబాటు ధర అందడం లేదు. మరోవైపు పల్ప్ యాజమాన్యాలు టన్ను మామిడికి రూ. 8 వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించగా.. నష్టాలను సాకుగా చూపి టన్ను కు రూ.6 వేలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. అయితే రేటు కూడా ఇచ్చి కొనుగోలు చేయని పల్ప్ యాజమాన్యాల తీరు రైతులకు సంకటంగా మారింది. మరోవైపు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక ధర కూడా రైతుల ఖాతాలకు చేరకపోవడంతో రైతుకు మద్దతు ధర గాలిలో దీపంగా మారింది.ఇక మరో కారణం రాష్ట్రంలో అన్నిచోట్ల ఒకేసారి మామిడి సీజన్ ప్రారంభం కావడం. గతేడాది ముందుగా కృష్ణ ఆ తరువాత ఇతర జిల్లాల నుంచి మామిడి దిగుబడి రాగా ఈ ఏడాది అంతటా ఒకేసారి మామిడి రైతు చేతికి అందింది. ఇక ఈ ఏడాది మామిడి గుజ్జు తయారీ పరిశ్రమలపైనా అనేక విమర్శలు రాగా మామిడి రైతుకు సరైన ధర లభించక పోవడానికి పల్ప్ యూనిట్ యాజమాన్యాలు కూడా ఒక కారణంగా భావిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 44 పల్ప్ ప్రాసెస్ యూనిట్లు ఉండగా ఈ ఏడాది 39 యూనిట్లు మాత్రమే మామిడి గుజ్జు తయారీ చేశాయి. గతేడాది పల్ప్ పరిశ్రమల్లో తయారైన మామిడి గుజ్జు ఎక్స్పోర్ట్ కాకపోవడంతో పెద్ద ఎత్తున నిల్వలు ఉండడం కూడా ఒక కారణం అయ్యింది. రూ. కోట్ల విలువచేసే పల్ప్ పరిశ్రమంలోనే ఉండిపోవడంతో ఈ ఏడాది ప్రాసెస్ చేయడానికి ముందుకు రాని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రతి ఏటా మే 20 తరువాత పల్ప్ యూనిట్లు ప్రాసెసింగ్ ప్రారంభిస్తుండగా ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా జూన్ 7 న గుజ్జు పరిశ్రమలు తెరుచుకున్నాయి. దీంతో ఒకేసారి మామిడి దిగుబడి రావడం, రైతులు పల్ప్ ఇండస్ట్రీస్ కు మామిడిని విక్రయించేందుకు ప్రయత్నం చేయడంతో గందరగోళం నెలకొంది.

దిగుబడికి తగ్గట్టుగా డిమాండ్ లేకపోవడం కూడా సమస్యగా మారిపోయింది.చిత్తూరు జిల్లాలో ఇప్పటిదాకా 2.42 లక్షల టన్నుల మామిడి పల్ప్ యూనిట్లు కొనుగోలు చేయగా ఇంకా పొలాల్లోనే 1.48 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉండిపోయింది. జిల్లాలో ఈ ఏడాది 5 లక్షల టన్నుల తోతాపురి మామిడి దిగుబడి వచ్చినట్లు అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. మరో రెండు వారాల్లో మామిడి సీజన్ ముగుస్తుండగా.. ఇప్పటికీ పల్ప్ పరిశ్రమల వద్ద అమ్మకానికి మామిడి ట్రాక్టర్లు బారులు తీరిన పరిస్థితి నెలకొంది. మద్దతు ధర ఎందుకు ఇవ్వలేదు, మామిడి కొనుగోలులో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రతిపక్షం ప్రశ్నిస్తుంటే గతంలో ఎప్పుడూ లేనట్లు మామిడి రైతుకు ప్రోత్సాహక ధర కల్పించిన ప్రభుత్వం తమదని టిడిపి చెబుతోంది. అధికార విపక్షాల మధ్య మ్యాంగో వార్ పీక్స్ కు చేరుకుంటుండగా మద్దతు ధర విషయంలో మాత్రం మామిడి రైతులకు సమస్య గానే మిగిలింది.

# మళ్లీ సీనియర్లకు కాల్....

**కాకినాడ – సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుత మంత్రి వర్గంలో దాదాపు పది మందిపై అసంతృప్తిలో ఉన్నారని తెలిసి సీనియర్ నేతలలో ఆశలు పెరిగాయి. మార్పులు తప్పవని మొన్న జరిగిన మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు, వార్నింగ్ ల తర్వాత మళ్లీ పెద్దోళ్లలో ఆశలుపెరుగుతు?న్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియారిటీ అని పక్కన పెట్టారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎప్పుడు బాధ్యతలను స్వీకరించినా ఖచ్చితంగా కొందరు కేబినెట్ లో ఉంటారు. గత మూడు సార్లు అదే జరిగింది. 1995, 1999, 2014 లో చంద్రబాబు కాబినెట్ ఆ ఫేస్ లే ఎక్కువగా కనిపిస్తాయి. కానీ 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ కూర్పులో కొత్త ముఖాలకు చోటు కల్పించారు. సీఎం అంటే అదేనంటూ... చంద్రబాబు మంత్రివర్గం సమావేశంలో మరొక మాట కూడా అన్న విషయాన్ని సీనియర్ నేతలు గుర్తు చేస్తున్నారు. 1995 నాటి ముఖ్యమంత్రిని తనలో చూస్తారని చంద్రబాబు చెప్పడాన్ని బట్టి చూస్తే నాటి నుంచి అనేక మంది మంత్రులు యాక్టివ్‌గా ఉండేవారు. మీడియా సమావేశాలు ఎప్పటికప్పుడు పెడుతూ అప్పటి ప్రతిపక్షాలపై విమర్శలు తీవ్ర స్థాయిలో చేసేవారు. సబ్జెక్ట్ పై అవగాహన ఉండటంతో అనర్గళంగా మీడియా అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పేవారు. నీటిపారుదల శాఖ కాని, హోంశాఖ కానీ, విద్యుత్తు శాఖ కానీ, వ్యవసాయ శాఖ, ఆర్థిక శాఖ ఇలా అన్ని శాఖలపై అందరూ పట్టున్న వారే కావడంతో విపక్షాల విమర్శలకు దీటైన సమాధానం గణాంకాలతో చెప్పేవారు. అయితే ఇప్పుడున్న కొత్త మంత్రుల్లో కొందరు, సీనియర్ నేతలుగా ఉన్న



మరికొందరు ఎందుకో పట్టీపట్టనట్లు వ్యవహరిస్తు న్నారు. సీనియర్ నేతలకు ప్రాధాన్యత కలిగిన శాఖలను ఇచ్చినప్పటికీ వారు సరైన టైంలో సరైన రీతిలో స్పందించలేదన్న కొరవ చంద్రబాబు లో స్పష్టంగా కనపడుతుంది. అది ప్రతిపక్షానికి అడ్వాంటేజీగా మారుతుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. భయమా? లేక అవగాహన లోపమో? తెలియదు కానీ గత ఏడాది కాలంలో మంత్రివర్గంలో చాలా మంది మౌనంగానే ఉంటుండటం విపక్షానికి వరంగా మారింది. సవాల్ కు ప్రతి సవాళ్లు లేవు. అలాగే విపక్షం చేసే కౌంటర్లకు తిరిగి కౌంటర్ ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో చంద్రబాబు మార్చేయాలన్న యోచనకు వచ్చినట్లు చెబుతున్నారు.మార్పు ఎప్పుడన్నది తెలియకపోయినా .. మార్పు గ్యారంటీ అన్న సంకేతాలు మాత్రం బలంగా నేతల్లోకి వెళ్లాయి. చంద్రబాబు హెచ్చరికల తర్వాత కుర్ర మంత్రులు కొంత కలవరపడి స్పందిస్తున్నా అప్పటికే ఇచ్చిన సమయం దాటి పోవడంతో పాటు ఈ బ్యాచ్ తో ముందుకు వెళితే వచ్చే ఎన్నికల్లో నెగ్గుకు రావడం కష్టమేనని చంద్రబాబు అంచనాకు వచ్చారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. అందుకే సీనియర్లను తిరిగి మంత్రివర్గం లోకి తీసుకుని విపక్షాలకు ధీటుగా సమాధానం చెప్పడంతో పాటు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉపయోగపడుతుందని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. దీంతో పెద్దోళ్లు మళ్లీ పంచెలు బిగించి పసుపు పార్టీలో యాక్టివ్ అవుతున్నట్లే కనిపిస్తుంది.

# 15న ఇండియాకు టెస్లా...

**ముంబై – సూర్య వాస్తవం**

మొత్తానికి భారత్ లో ఎలాన్ మస్క్...అతని టెస్లా కంపెనీ అడుగుపెడుతోంది దీనికి సంబంధించి మొత్తం రంగం సిద్ధమైంది. ఈ జులై 15న భారత్‌లో ఫస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ లాంచ్ చేయబోతున్నట్లుగా టెస్లా ప్రకటించింది. దీనికి సంబంధించిన ఓ కొత్త పోస్టర్ ను కూడా లాంఛ్ చేసింది. ముంబై బీకేసీలో తన మొదటి షోరూమ్ ప్రారంభిస్తున్నట్లు ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ, ముంబాయ్ లలో తమ సంస్థలలో పనిచేసేందుకు లింక్&ఢ ఇన్ వేదికగా టెస్లా నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ క్రమంలో తొలి షోరూమ్ ను ఈ నెల ముంబైలో ప్రారంభించబోతుంది. టెస్లా ఎంట్రీతో భారతీయ ఈవీ రంగం మరింత వేగవంతమవుతుందని నిపుణులు భావిస్తున్నారు.ముంబైలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కోసం టెస్లా 4,000 చదరపు అడుగుల రిటైల్ స్థలాన్ని లీజుకు తీసుకుంది. ముంబైలోని కుర్లా వెస్ట్ లో ఇది ఉంది. దీనిని కార్ల సర్వీస్ సెంటర్ కింద ఉపయోగించనున్నారు. పుణెలో ఇంజనీరింగ్ హబ్, బెంగళూరులో రిజిస్టర్డ్ కార్యాలయం, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) సమీపంలో తాత్కాలిక కార్యాలయంతో సహా ప్రస్తుతం భారతదేశంలో నాలుగు టెస్లా ఆఫీసులున్నాయి. షోరూం ప్రారంభానికి ముందు కంపెనీ దాదాపు 1 మిలియన్ డాలర్ల (రూ.8.58 కోట్లు) ఎలక్ట్రిక్ వాహనాలు, సంబంధిత వస్తువులను దిగుమతి చేసుకుంది. ఇందులో ప్రధానంగా చైనా, అమెరికాల నుండి దిగుమతి చేసుకున్న ఆరు కార్లలో మోడల్ వై కార్లు ఉన్నాయి. విదేశీ ఎలక్ట్రిక్ వాహనాలపై భారత్ సుమారు 70% దిగుమతి సుంకం విధిస్తున్నప్పటికీ టెస్లా ఈ వాహనాలను




తీసుకువస్తోంది. వీటితో పాటూ త్వరలోనే టెస్లా ప్లాంట్ ఇండియా ఏర్పాటు చేసే దిశగా కంపెనీ యోచిస్తోంది.

# జనాభా పెంచాలని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరం

**- ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లి - సూర్య వాస్తవం, జూలై 12:** ఎక్కువ మంది పిల్లల్ని కనండి, జనాభా పెరగాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే చెప్పడం విడ్డూరమని రాజ్యసభ మాజీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శనివారం నాడు 35వ ప్రపంచ జనాభా దినం 1990 జూలై 11న మొట్టమొదట ఐక్య రాజ్యసమితి ప్రపంచ జనాభా దినంగా ప్రకటించిందనీ కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, తల్లి ఆరోగ్యం, మానవ హక్కుల పై ప్రజల్లో అవగాహన కలిగించడం ఈ దినం లక్ష్యం అని ఆయన తెలిపారు.ప్రపంచంలో 242 దేశాలు ఉన్నాయనీ ప్రపంచ జనాభా 809 కోట్లు. ఇందులో భారత్ జనాభా 144 కోట్లు. మొదటి స్థానం ,చైనా జనాభా 142 కోట్లు. రెండవ స్థానం ,అమెరికా జనాభా 34 కోట్లు. మూడోవ స్థానం గత కొంత కాలం వరకు చైనా మొదటి స్థానంలో ఉండేది. ఇప్పుడు భారత్ చైనా ను దాటిందన్నారు. ప్రపంచ జనాభా లో భారత్ జనాభా 18 శాతం .ప్రపంచ భూ భాగంలో భారత్ భూ భాగం 2.4 శాతం.జన సాంద్రత(చదరపు కిలోమీటర్లో ఉండే ప్రజలు) విషయంలో ప్రపంచ జన సాంద్రత 55,భారత దేశం 488, చైనా 151,అమెరికా 38,రష్యా 9,సౌదీ అరేబియా 16, అటు జనాభా విషయంలో ఇటు జన సాంద్రత విషయంలో భారత్ ఎక్కువగా ఉందన్నారు.దీని వలన ఉన్న వాళ్ళకే ప్రత్యేకించి యువతకు కనీస అవసరాలు, ఉపాధి, ఉద్యోగాలు లభించక మద్యం, గంజాయి, డ్రగ్స్‌లకు బానిసలై అసాంఘిక శక్తులుగా తయారు అవుతున్నారు.

నిరుద్యోగం, నిరక్షరాస్యత, పేదరికం విలయ తాండవం చేస్తున్నాయి.ఆకలి సూచికలో అధ్వాన స్థితిలో ఉన్నామన్నారు.ఇందులో శ్రీలంక స్థానం 65, నేపాల్ 76, బంగ్లాదేశ్ 76, మయన్మార్ 71, పాకిస్తాన్ 96 కాగా భారత్ స్థానం 101 . సంతోష సూచికలో పాకిస్తాన్ 66, నేపాల్ 92, బంగ్లాదేశ్ 107వ స్థానంలో ఉండగా భారత్ 144వ స్థానంలో ఉండడం శోచనీమని తెలిపారు.ఈ పరిస్థితుల్లో ఎక్కువ మంది పిల్లల్ని కనండి, జనాభా పెరగాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం దురదృష్టకరం.ప్రపంచ జనాభా దినం సందర్భంగా నైనా ముఖ్యమంత్రి పునరాలోచించి జనాభా విషయంలో తన అభిప్రాయం మార్చుకోవాలని తులసి రెడ్డి సూచించారు.

# అనంతలోనే వైద్యుల రిజిస్ట్రేషన్ రెన్యువల్ ప్రక్రియ



**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం, జూలై 12:** అనంతపురంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్యుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ శనివారం ప్రారంభమైంది.ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ లో గతంలో ఐదేళ్ల కోసారి వైద్యులు రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవాలంటే విజయవాడ వెళ్లే వారు అయితే ఈసారి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ వాళ్లే ప్రతి జిల్లాకు వచ్చి రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయిస్తున్నారు. అందులో భాగంగా అనంతపురంలో శనివారం ప్రారంభమైన ఈ ప్రక్రియ ఆదివారం కూడా కొనసాగనుంది.ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి.శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అనంతపురం సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.పూలమాలలు, శాలువాతో సత్కరించారు.

# మాది మాట తప్పని ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**
**- కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు**



**శాంతిపురం- సూర్య వాస్తవం, జూలై 12 :** తమ నాయకుడు ఇచ్చిన హామీలను నెరవేర్చే సంకల్పం ఉన్న ముఖ్యమంత్రి అని అందుకే కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రద్ధతో కృషి చేస్తున్నారని మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ టీటీడీ బోర్డు మెంబర్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండల పరిధిలోని అబకల దొడ్డి కాలనీలో శనివారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తికావస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, "సుపరి పాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని శాంతిపురం మండలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ఏడాది సుపరి పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాలనీవాసులకు వివరి ంచారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతినెలా ఒకటో తేదీన 4000 రూపాయల పింఛన్లు అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలకు దీపం 2 పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని వివరించారు. తల్లికి వందనం పథకం కింద ఒక ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి డబ్బులు వారి తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ సమస్య తీర్చేందుకుగాను ప్రధానంగా 16 వేల పైబడి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పేదలు, నిరుపేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకుగాను పారిశ్రామిక దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. మహిళలకు ఆగస్టు 15 నుంచి త్వరలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరిగిందని,మామిడి రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారని వివరించారు.కుప్పం నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఈ మేరకు సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ముద్రించిన ప్రత్యేక కరపత్రాలను అందరికీ పంపిణీ చేశారు.

**తల్లికి వందనం పై మహిళల ఆనందం:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్సీజి. శ్రీనివాసులు గురువాం నుంచి శనివారం వరకు అలుపెరగకుండా పేరెంట్ టీచర్స్ మీటింగ్, అనికేర క్రాస్ (చంద్రగిరి),సోగడబల్ల, వెంకటేపల్లి ప్రాథమిక పాఠశాల,శాంతిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల,తుమ్మిసి మోడల్ స్కూల్, సొన్నేగానిపల్లి పంచాయతీ నాయనపల్లి,మఠం పంచాయతీ కొడితిపల్లి మిట్ట,సంతూరు గ్రామాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు పెద్ద ఎత్తున తల్లికి వందనం పథకంపై స్పందించారు. తమకు ఇద్దరు ముగ్గురు పిల్లలు ఉన్నారని అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు జమ అయ్యిందని ఆనందంతో ఎమ్మెల్సీ శ్రీనివాసులు కు, పార్టీ ప్రతినిధులకు తెలిపారు. ఒకటో తేదీన పింఛన్ కూడా 4000 అందుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై నమ్మకం ఉందని, కుప్పం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, జీవితాంతం ఆయనను గుర్తు పెట్టుకుంటామని మహిళలు గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజల స్పందన పై నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులతోపాటు నేతలు మాజీ తుమిసి ఎంపీటీసీ కె. రామచంద్ర నాయుడు, అబకలదొడ్డి మాజీ సర్పంచ్ వెంకటేశు,నేతలు ఆంజనేయ రెడ్డి,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి పెన్షనర్స్ భవనంలో సర్వ సభ్య సమావేశం




**గుత్తి-సూర్య వాస్తవం,జులై 12:** గుత్తి ఫుట్బాల్ గ్రౌండ్లో సర్వసభ్య సమావేశం పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబూబాకర్,అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్,సెక్రెటరీ రామ్ మోహన్ మాట్లాడుతూ,,, ఈ సంవత్స రం సభ్యత్వాలు సుమారుగా 18 0 వరకు అయినాయి.డి.ఏ.లు గురించి పెండింగులో ఉన్న అన్ని బకాయిలు,డి.ఆర్ బకాయిలు వెంటనే చెల్లించాలి.కేంద్ర ప్రభు త్వం ఆర్థిక బిల్లుతో పాటు ప్రవేశ పెట్టిన వెలిడేషన్ అమెండమెంట్ ను రద్దు చేయాలి ఈ సవరణ అ మలులోకి వస్తే కేంద్ర ప్రభుత్వ ఉ ద్యోగులు పెన్షనర్లు మాత్రమే కాక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా నష్టపోయే అవకాశంవుంది.కావు న మన ఈ ఫైనాన్స్ బిల్లును అ మలు కాకుండా చూడాలి అని అ బూబాకర్ తెలిపారు.సెక్రెటరీ రా మ్ మోహన్ మాట్లాడుతూ మన కు ఆగస్టు నెలలో ఎన్నికలు ఉం టాయి.ఇప్పుడు ఉండే పాలక వ ర్గం మూడు సంవత్సరాలు కాలం ముగుస్తుంది.ఉత్సహంగా ఉన్న వారు ఆగస్టు నెలలో జరిగే ఎన్నిక ల్లో పోటీ చేసే వారు పేర్లు తెలియ జేయాలి అని తెలిపారు.చివరిగా మరణించిన వారికి సంతాపం తె లిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసి డెంట్ అబూబాకర్,సెక్రెటరీ రామ్ మోహన్,అసోసి యేట్ వైస్ ప్రెసి డెంట్ స్వర్ణాంబ,అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు,పెన్షన ర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి విద్యాసంస్థల స్థలం ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

**- మీడియా సమావేశంలో విద్యాసంస్థల అధినేత కేవీపీ సుబ్బయ్య, సిబ్బంది**



**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, జూలై 12:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో, శ్రీ సాయి విద్యాసంస్థలకు చెందిన స్థలంపై అక్రమంగా నిర్మాణం జరగడం తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మా స్థలం డాక్యుమెంట్ నంబర్ 3916/2007, సర్వే నంబర్ 1/1 ప్రకారం స్పష్టమైన స్వంత స్థలం. అయినప్పటికీ, కొంత మంది వ్యక్తులు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి, తమదిగా పేర్కొంటూ మా స్థలంలో బలవంతంగా ఆ స్థలములో అక్రమ నిర్మాణం చేపట్టారు అని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల కరెస్పాండెంట్ కే. పి. వి. సుబ్బయ్య మాట్లాడుతూ "మా వద్ద అసలైన ఒరిజినల్ డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ, కొంతమంది అక్రమంగా నిర్మాణానికి పాల్పడటం బాధాకరం. ఇది పూర్తి స్థాయిలో న్యాయ విరుద్ధం. జిల్లా కేంద్రం కాబట్టి కొందరు తమ ప్రాభవాన్ని ఉపయోగించుకుంటూ దౌర్జన్యానికి దిగుతున్నారు" అని అన్నారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, వాస్తవాలను పరిశీలించి, బాధ్యులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాక థాన్ 5.0 వినూత్న ఆవిష్కరణలకు సువర్ణావకాశం




**గుత్తి-సూర్యవాస్తవం,జులై 12:** గుత్తి ఆవిష్కర్తల ప్రతిభను వెలి కితీసే వేదికగా కేంద్ర ప్ర భుత్వం ఎంఎస్ఎంఇ ఐడి యా హ్యాకథాన్ 5.0 ను నిర్వహిస్తున్నది.ఇందులో ఆవిష్కర్తలు పాల్గొని తమ సృజ నాత్మక ఆలోచనలను ప్రదర్శించ డానికి సువర్ణావకాశం అని గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా తెలిపారు.18 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఆవి ష్కర్తలులో కార్బన్ ఫుట్‌ప్రింట్ టె క్నాలజీ,సర్వే లైన్ , సైబ ర్ డిఫెన్స్ టెక్నాల జీ ఇన్నోవేషన్ ఇన్ ఎకోసిస్ట మ్స్,కోస్టల్ , హిల్లీ రీజియన్స్‌లో బిజినెస్ అప్ గ్రేడింగ్, స్మార్ట్ , రెసి లియంట్ సప్లై చైన్ వంటి అంశా లపై తమ ప్రతిభను చూపవచ్చు ఔత్సాహికులు ఎంఎ స్ఎంఇ వెబ్ సైట్‌ను సందర్శించి గేట్స్ ఇన్‌స్టి ట్యూట్ ద్వారా తమ ఐడియాలను సమర్పించవచ్చు చివరి తేదీ ఈ నెల 14.ఎంపికైన ఐడియాలకు గరిష్టంగా రూ.15 లక్షల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని అని ఈ అవకాశానికి పరిసర ప్రాం తాలలో ఉన్నటువంటి వారు విని యోగించుకోవాలని కమిషనర్ కో రారు.మరిన్ని వివరాల కోసం ఆసక్తి గలవారు 9963014252, 9441888218 నంబర్‌లను సంప్రదించవచ్చు.

# సామాన్య ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దు

**-రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి-సూర్య వాస్తవం, జులై 12:** వివిధ సమస్యలపై ఆఫీసులకు వచ్చే సామాన్య ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుకో వద్దని రాష్ట్ర రవాణా యువజన క్రీడశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఫోన్ చేసి ప్రభుత్వ అధికారులతో చెప్పారు. రాయచోటి పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలు స్వీకరించి తక్షణమే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించిన మంత్రికి ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన అర్జీదారులు మంత్రి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న కొంతమంది నేతలు ప్రజలు మంత్రికి పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు.

# ఆర్టీఏ కార్యాలయంలో ఎఫ్‌సి ఫిట్నెస్ కొనసాగించాలి

**- ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్**




**పత్తికొండ టౌన్- సూర్య వాస్తవం జులై 12:** జిల్లాలో ఉన్న ఆర్టీఏ కార్యాలయాల్లోనే ఎఫ్ సి ఫిట్నెస్ లైసెన్స్ ప్రాసెసింగ్ కొనసాగించాలని శనివారం పత్తికొండ ఆటో వర్కర్స్ యూనియన్ మండల మహాసభలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ ఉద్ఘటించారు. శనివారం పత్తికొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ దగ్గరలో ఉన్న సిఐటియు కార్యాలయం ఆవరణలో సిఐటియు మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, మండల కార్యదర్శి డి. గోపాల్, ఎం. రవిచంద్ర, పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రవాణా రంగం కార్మికులకు ఆటో లారీ సంబంధించిన అన్ని ఆర్టీఏ కార్యాలయంలోనే జరగాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సేవా సదస్సు



**రాప్తాడు -సూర్య వాస్తవం,జులై 12:** భారత రాజ్యాంగంలోని చట్టాలను ప్రతి మహిళ తప్పనిసరిగా తెలుసుకోవాలని చట్టాల పైన అవగాహన ఉండాలని మహాశక్తి సీఈవో రమీజా తెలియజేశారు.రామగిరి మండలంలోని గంగంపల్లి తాండాలో టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవ సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథిగా మహాశక్తి సీఈవో రమీజా సొసైటీ ప్రధాన కార్యనిర్వహణాధికారి బి.కాంచన మహిళా శక్తి సొసైటీ అధ్యక్షురాలు సుబ్బమ్మ హాజరయ్యారు. మద్యపానం గృహహింసతో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మీద సొసైటీ పాలకవర్గం నాటికను వేశారు. అనంతరం వాటిని నిర్మూలించేందుకు రూపుమాపేందుకు మహిళా చట్టాల గురించి తెలియజేశారు. సమాజంలో మహిళల యొక్క పాత్ర గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ సామగ్రి పంపిణీ

**గుత్తి-సూర్యవాస్తవం,జులై 12:** గుత్తి పట్టణం బాలికల ఉన్నత పాఠశాలకు 50 లక్షల విలువైన కంప్యూటర్ సామాగ్రిని వెబ్ టిచ్ సంస్థ ఉచితంగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఈ ప్రారం భోత్సవానికి వచ్చినటువంటి ముఖ్య అతిథి రైల్వే సెంట్రల్ బోర్డు చై ర్మన్ ప్రతాప్ సింగ్ మరియు వెబ్ టిచ్ సంస్థ వారిని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కార్మిక సం క్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శి వుడు యాదవ్ మర్యాదపూర్వ కంగా కలిసి ఇంతటి మహోన్నత కార్యక్రమానికి పాటుపడినందుకు సంస్థ వారిని ఘనంగా సన్మానిం చి రాబోయే రోజుల్లో గుత్తి పట్ట ణంలో మరిన్ని సేవా కార్యక్రమా లు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెబ్ టిచ్ సంస్థ వారు రైల్వే డి ఆర్ ఎం,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పా ల్గొన్నారు.



## యువకుడు ఆత్మహత్యా యత్నం



**మదనపల్లి -సూర్య వాస్తవం, జూలై 12:** పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ సంఘటన శనివారం మదనపల్లె పట్టణంలో జరిగింది. స్థానిక బుగ్గ కాలవలో కాపురం ఉంటున్న తేజ్ కుమార్ (27) పురుగు మందు తాగి ఆత్మ హత్యా యత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించిన తల్లిదండ్రులు బాధితున్ని వెంటనే స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియ రాలేదు. కేసు దర్యాప్తులో ఉందని ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు.

## మహిళపై మూకుమ్మడి దాడి



**మదనపల్లి-సూర్య వాస్తవం, జూలై 12:** ప్రేమ జంట ఊరు వదిలి వెళ్ళిపోవడానికి కారణమని అనుమానించిన ప్రత్యర్థులు శనివారం ఓ మహిళపై మూకుమ్మడిగా అ మ్మాయి తరపు బంధువులు దాడి చేశారు. ఘటనపై బాదితురాలి కుటుంబీకులు, ఆస్పత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని రామాచార్ల పల్లె పంచాయతీ, గంగన్నగారి పల్లెకు చెందిన మురళి భార్య జి.నాగరత్న(45), అదే ఊరికి చెందిన ఓ మైనర్ జంట లేచి పోవడానికి కారణమని ఆమె భాస్కర్ వర్గీయులు నాగరత్న ఇంట్లోకి చొరబడి దాడి చేసి తీవ్రంగా గాయ పరిచారు. కుటుంబీకులు బాధితులని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఘటనపై తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 14వ
## మహాసభలలో రాష్ట్ర నాయకులు రామకృష్ణ



**పత్తికొండ టౌన్- సూర్య వాస్తవం, జూలై 12:** భారత కమ్యూనిస్టు పార్టీ నియోజవర్గ 14వ మహాసభలను స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి నాలుగు స్తంభాల కూడలి వరకు ర్యాలీగా వచ్చి నాలుగు స్తంభాల కాడ భారీ బహిరంగ సభ రాష్ట్ర నాయకులు కే రామకృష్ణ, రామచంద్రయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పై విరుచుకుపడ్డారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్‌లో అనేక సమస్యలు గూడు కట్టుకున్నాయని వారు ప్రభుత్వాన్ని కాపాడుకునే పనిలో ఉన్నారని ప్రజా సమస్యల పట్ల ఎటువంటి చిత్తశుద్ధి లేదని ప్రభుత్వంపై విమర్శించారు. అలాగే ఈ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి నల్ల చట్టాల గురించి ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి చురకలంటించారు. ఈ సమావేశం గురించి మహాసభలను ఉద్దేశించి రామచంద్రయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి అనేక అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు పైన వీరు గల మెత్తారు. ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఏనాడూ ప్రజల సమస్యలను పట్టించుకోవడంలో ఈ కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గిడ్డయ్య, నబి రసూల్, లెనిన్ బాబు, ఆవుల శేఖర్, రాజా సాహెబ్, కారుమంచి, సుల్తాన్, నీలకంఠ, దూదికొండ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

### - చల్లా అనుదీప్ రాష్ట్ర బిసి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు



**ప్యాపిలి- సూర్య వాస్తవం, జూలై 12 :** 2025 జూలై 17న విజయవాడలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లకా వెంగళరావు యాదవ్ ఆధ్వర్యంలో తలపెట్టిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహాసభలను జయప్రదం చేయాలని యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చల్లా అనుదీప్ అన్నారు. శనివారం నాడు ప్యాపిలి పట్టణంలోని తమ కార్యాలయంలో జాతీయ మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు.అనంతరం జాతీయ బీసీ సంక్షేమ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చల్లా అనుదీప్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓబీసీలను ఒక్క తాటిపైకి తెస్తూ విజయవాడ కేంద్రంగా నిర్వహిస్తున్న మహాసభలకు కేంద్ర మంత్రులతో పాటు అతిరథ మహారధులు హాజరవుతున్నారని కావున ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఓబీసీలను ఉద్దేశించి అన్నారు. ఓబిసిల హక్కుల సాధనకై జరుగుతున్న ఈ మహాసభలకు ఓబీసీ సోదరులంతా బాధ్యతగా పాల్గొనాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిష్టిపాడు చంద్ర,పి.వెంకటేష్, దూదేకుల మమ్మద్ రఫీ, పచ్చ చంద్రశేఖర్ యాదవ్, షేక్ ముస్తఫా ,మంగలి రాజు, బోయ తిమ్మరాజు ,కటిక రమేష్, మేకల ఇంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజలకు అందుబాటులో రాష్ట్ర మంత్రి మండిపల్లి



**రాయచోటి-సూర్య వాస్తవం, జూలై 12:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేడు ఆదివారం ఉదయం 9 గంటల నుండి12 గంటల వరకు ప్రజలకు మంత్రి రాయచోటి పట్టణంలోని వారి క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని మంత్రి క్యాంప్ కార్యాలయం సిబ్బంది వారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా మీ సమస్యలు ఉంటే మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చి సమస్యలు పరిష్కరించు కోవచ్చు అని వారు అన్నారు.

# 21వ డివిజన్‌లో సుపరిపాలనకు తొలి అడుగు

**- రీకాల్ అంటూ ప్రజల్లోకి వెళ్తే తరిమి తరిమి కొడతారు**

**- అనంత వెంకట్రామిరెడ్డికి వయసు మీద పడి కళ్లు సరిగా కనిపిస్తున్నట్లు లేదు**

**- అందుకే నగరాభివృద్ధి ఆయనకు కనిపించడం లేదు**

**-11 సీట్లు ఇచ్చిన వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదు : ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 12:** మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి వయసు మీద పడి కళ్లు కనిపిస్తున్నట్లు లేదని.. అందుకే నగరాభివృద్ధి జరగలేదు అంటున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. నగరంలోని 21 డివిజన్ మున్నా నగర్ లో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఎమ్మెల్యే ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు.. అలాగే నగరంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి స్పందన కనిపించింది. చాలా చోట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తొలి ఏడాదిలోనే 118 కోట్ల రూపాయలతో నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేశామని.. అవి ఎక్కడెక్కడ చేశామన్నది కూడా వివరించామని... అయితే అనంత వెంకట్రామిరెడ్డికి అది కనిపించడం లేదన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక ఇలాంటి విమర్శలు చేస్తున్నారన్నారు. గతంలో డంపింగ్ యార్డ్ తరలించకపోతే పోటీ చేయనని చెప్పి.. అధికారకాంక్షతో ఆయన అనుభవం ఉన్న వయసుగల నామీద పోటీ చేసి దారుణంగా పరాభం చూసారన్నారు. ఆ ఈర్ష తోనే మొదటి నుంచి విమర్శలు చేస్తున్నారన్నారు. అసలు ఏ రోజైనా నగరంలో సమస్యల గురించి పట్టించుకున్నారా అంటూ ప్రశ్నించారు. రుద్రంపేట మార్గంలో వైసిపి హయాంలో 100కు పైగా ప్రమాదాలు జరిగాయని.. అయితే ఒక్కరోజు కూడా వాటి గురించి పట్టించుకోలేదన్నారు. రాంనగర్ 80 ఫీట్ రోడ్లో కనీసం తట్టెడు మట్టి కూడా వేయాలన్న ఆలోచన లేదన్నారు. నేను వచ్చిన తర్వాతనే ఈ రోడ్లన్నీ పూర్తి చేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 350 కోట్ల రూపాయలు జాతీయ రహదారి విస్తరణ పనుల కోసం మంజూరు అయితే అవి తానే తెచ్చినట్టుగా.. ఆ పనులన్నీ తానే చూసినట్టుగా చెప్పుకుంటున్నారని విమర్శలు చేశారు. కానీ ఏడాది కాలంలో అనంతపురం నగరంతో పాటు రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగినా తాము ఎక్కడ చెప్పుకోవడం లేదన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు నిధులు కేటాయించి 18వేల క్యూసెక్కులు ఉన్న నీటి ప్రవాహాన్ని 3600 క్యూసెక్కులకు పెంచారన్నారు. ఈ విషయం గురించి కూడా చెప్పుకోవడం లేదన్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో కనీసం ఒక్క పరిశ్రమైనా తెచ్చారా.. ఒక ఉద్యోగమైనా ఇచ్చారా అంటూ నిలదీశారు. ఏడాది కాలంలోనే 9:50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు 8.5 లక్షలు ఉద్యోగాలు తీసుకువచ్చామన్నారు. ఇప్పుడు రీకాల్ చంద్రబాబు అంటూ ప్రజల వద్దకు వెళ్తే తరిమి తరిమి కొట్టడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. 11 సీట్లకు పరిమితం చేసినా.. వైసీపీ నాయకులకు బుద్ధి రావడం లేదని.. ప్రజల్లోకి వెళితే వారే తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, బెస్ట్ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపలహరి, మల్లి కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి నాయకులు శ్రీదేవి, బండి కాశీ విశ్వనాథ్, రూపనగుడి రవి రాయల్, వడ్డే భవాని, ఇమ్రాన్ కృష్ణం రఘు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మాజీ సర్పంచ్ అంత్యక్రియల్లో అంతా తానై..

**- పాడె మోసిన టీడీపీ మండల అధ్యక్షులు**

**- మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గాలి రమేష్ నాయుడు**



**పెళ్లకూరు- సూర్యా వాస్తవం, జూలై 12:** పెన్నేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు కోవూరు ఏడుకొండలు (47) గుండెపోటుతో శుక్రవారం మృతిచెందగా అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ టిడిపి నాయకుడు గాలి రమేష్ నాయుడు 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. ఏడుకొండలు మృతి విషయం తెలుసుకున్న ఆయన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణముఖి నది ఆనకట్ట ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కందమూడి శివకుమార్ ఆ పార్టీ నాయకులు అక్కరపల్లి గోపాల్ రెడ్డి శ్రీనివాసులు నాయుడు కలవకోలు మునిష్ తో కలిసి ఏడుకొండల మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్ టీడీపీ నాయకులతో కలసి గ్రామంలోనే ఉండి అంత్యక్రియలు ముగిసేవరకు అంతా తానై కార్యక్రమం నిర్వహించారు. తనకు అత్యంత సన్నిహితుడు కావడంతో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పునబాక పోలయ్యతో కలసి ఏడుకొండలు పాడె మోశారు. ఏడుకొండలుతో తనకు గల అనుభవాలను గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతం అయ్యారు. దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు మృతి చెందగా యాదవ సామాజిక వర్గానికి టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్ మృతుడు కుటుంబానికి చెదోడు వాదోడుగా ఉంటూ వ్యవహారించిన తీరు అందరిని ఆలోచనలో పడేసింది. ప్రస్తుతం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి ఏదైనా ఇబ్బంది జరిగితే అదే సామాజిక వర్గానికి చెందిన వారు పక్కకు తప్పించు కుంటున్న నేపథ్యంలో టీడీపీ నాయకుడు ఏడుకొండలు మృతి పట్ల అయన పడిన మనోవేదన చెప్పుకోవలసిన అంశం. ఈ సందర్భంగా కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ పార్టీకి వీరాభిమాని ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.



### కలచట్లలో ఘనంగా నాబార్డ్
# 44వ వ్యవస్థాపక దినోత్సవం



**ప్యాపిలి-సూర్య వాస్తవం, జూలై 12 :** ప్యాపిలి మండల పరిధిలోని కలచట్ల గ్రామంలోవాటర్ షెడ్ కమిటీ, సొసైటీ ఫర్ రూరల్ అండ్ ఎకో డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం రైతులతో కలిసి నాబార్డ్ 44 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రమాదేవి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాబార్డ్ సంస్థ ఆధ్వర్యంలో కలచట్ల గ్రామం నందు అమలు చేయబడుతున్న పథకాల గురించి వివరించడం జరిగింది. వాటర్ షెడ్ ట్రెజరర్ రవి మాట్లాడుతూ నాబార్డ్ సంస్థ గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఆర్థిక సహా యాన్ని అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తుందని, వాటర్ షెడ్ కార్యక్రమాలలో భాగంగా రైతుల పొలాల యందు, వాగుల యందు పనులు, సి సి ఏ ఆక్టివిటీ కింద,ఆర్ ఓ వాటర్ ప్లాంట్, ట్యాంకర్లు, వ్యవసాయ పనిముట్లు మంజూరు కావడం జరిగిందని, జీవనోపాదుల కింద వివిధ రకాల యూనిట్లకు లోన్లు ఇవ్వడం జరిగిందని. మన గ్రామానికి ఇంతటి సహాయ సహకారాలు అందిస్తున్న నాబార్డ్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సమావేశం అనంతరం మొక్కలు నాటడం, రైతులతో ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పి ఎఫ్ ఎస్ సిబ్బంది ఇంజనీర్ రాకేష్ వర్మ, మేనేజర్ సుబ్రమణ్యం , సూపర్వైజర్ ఈశ్వర్ కమిటీ సభ్యులు, రైతులు హాజరు కావడం జరిగింది.



# ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

**- ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేసేందుకు రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో**
**- ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను ఎండగడదాం**
**- ఎన్నికల హామీలను అమలు చేయిద్దాం**



**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, జూలై 12:** చంద్రబాబు హామీలకు ష్యూరిటీ లేదని, మోసాలే గ్యారెంటీ అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం గాలివీడులో మండల కన్వీనర్ మిట్టపల్లె యదు భూషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ, హిందూపురం వైఎస్ఆర్ సిపి పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి,మైనారిటీ నాయకులు ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్, మండల ,గ్రామ నాయకుల తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వైఎస్ఆర్ సిపి కమిటీలు, అనుబంధ విభాగాలు,సర్పంచ్ లు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలుకు ఈ కార్యక్రమంపై స్పష్టమైన దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలే శారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీలో16 వేల టీచర్ పోస్టుల కోసం పెట్టారని, అదే జగన్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 1.40 లక్షల శాశ్వత ఉద్యోగాలను కల్పించారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేదల కోసం పనిచేసి ప్రజల హృదయాలలో శాస్వితంగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వ పధ్నాలుగు నెలల పాలనలో ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ శ్రీకారం చుట్టిన బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల నాయకులు ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ ఈ బృహత్తర కార్యక్రమంపై గ్రామాలలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని అందరికీ తెలియ జేయాలన్నారు. గ్రామ గ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారం చేయాలని,ఆ గ్రామంలో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాలన వైఫల్యాలను వివరించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని పూర్తి క్రమశిక్షణతో నిర్వహించి గాలివీడు మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ప్రజలకు చేరువ య్యేందుకు - కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈ - కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని శ్రీకాంత్ రెడ్డి వివరించారు.




**జగన్ 2.0 మోడ్‌లో కార్యకర్తలు, నాయకులకు పెద్దపీట**

జగన్ 2.0 మోడ్ లో కార్యకర్తలకు, నాయకులకు పెద్దపీట వేయడం జరుగుతుందని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.తనను ఆదరిస్తున్న కార్యకర్తలు, నాయకులు మేలుకు జీవితాంతం ఋణపడి వుంటానని,వారి కష్ట నష్టాలలో పాలు పంచుకు ంటానన్నారు. వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు, నాయకులకు ఏ ఇబ్బంది జరిగినా తోడుగా నిలుస్తానన్నారు. ఏ గ్రామ మంలోనైనా మన పార్టీ వారు ఇబ్బందిపడితే మనమందరం ఏకమవుదామన్నారు. మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి,జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం తదితర నాయకులుమూ కార్యకర్తలకు తోడుగా వుంటామన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రతి చోటా వైఎస్ఆర్ సిపి జెండా రెపరేపలాడాలి రాబోయే ఏ ఎన్నికలలో నైనా ప్రతి చోటా వైఎస్ఆర్ సిపి జెండా రెపరేపలాడాలన్నారు. పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు. చంద్రబాబుది సూపర్ సిక్స్ పాలన కాదు... **మోసపు పాలన:** మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి చంద్రబాబుది సూపర్ సిక్స్ పాలన కాదు...మోసపు పాలన అని మాజీ ఎంఎల్ఏ, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలలో చెప్పిన ఏ హామీని ఏడాది దాటినా అమలు చేయలేదన్నారు.తల్లికి వందనం కూడా వైఎస్ఆర్ సిపి పోరాటాలతోనే ,నిరసనలతోనే చంద్రబాబు అమలు చేశారన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదంటూనే యోగా కార్యక్రమానికి రూ 300 కోట్లు, రూ 250 కోట్లతో హెలికాప్టర్ కొన్నారని ఆయన దుయ్యబట్టారు. మంత్రి నారాలోకేశ్ అవినీతి పెరిగిపోతోందని, చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు అవుతాయన్నారు. **అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి:** జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం అమరావతి రాజదాని నిర్మాణంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.చంద్రబాబు ప్రజలందరినీ మోసం చేస్తున్నారన్నారు. మాతండ్రి సుగవాసి పాలకొండ్రాయుడు గతంలో రాయచోటి మార్కెట్ యార్డ్ లో జరిగిన సమావేశంలో చంద్రబాబు సమక్షంలోనే వైఎస్ఆర్ కుటుంబంతో తమకు సన్నిహిత సంబంధం ఉంది..వాళ్ళను ఎప్పుడూ విమర్శించనని చెప్పారని ఆయన గుర్తుచేశారు.ఎన్నికల సమయంలో చంద్రబాబు సంపద సృష్టిస్తారని చెప్పారని,అది ప్రజల కోసం కాదు..వారి కుటుంబ సభ్యుల కోసం సంపద సృష్టించుకుంటున్నారన్నారు. కూటమి నేతలు ప్రజల నుంచిసొమ్మును దోచుకుంటుండడం వల్లే ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. హోరెత్తిన జై జగన్ నినాదాలు. సమావేశం ప్రారంభం నుంచి ముగిసేంతవరకూ జై జగన్ నినాదాలతో సభ హోరెత్తింది ఘనంగా నిర్వహించిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం గాలివీడు మండలంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో ను విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు

# ఎయిర్‌పోర్టు భూ బాధితులకు చెక్కుల పంపిణీ



**కుప్పం -సూర్య వాస్తవం, జూలై 12 :** కుప్పం నియోజకవర్గంలో విమానాశ్రయం అభివృద్ధి కోసం 2018 కాలంలో భూమిని ఇచ్చిన భూమి యజమానులకు శనివారం నర్త పరిహార చెక్కులను అధికారులు నేతలు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ ముని రత్నం మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ భూపాధితులకు న్యాయం చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి తన సంకల్పాన్ని నిరూపించుకున్నారని కొనియాడారు. కుప్పంలో విమానాశ్రయం ఏర్పడితే రైతులకు వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్న ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నియోజకవర్గంలో విమానాశ్రయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు విమానాశ్రయం నిర్మాణ పనుల దశలు మొదలుపెట్టే సమయానికి ప్రభుత్వం మారిపోయిందని కానీ మళ్ళీ ఆయన చేతుల మీదుగానే విమానాశ్రయం నిర్మాణ పనులు కొనసాగడం సంతోషించ దగ్గ విషయమని ఆయన అన్నారు. కుప్పం కడా అభివృద్ధి అధికారి వికాస్ మర్మత్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎయిర్పోర్ట్ భూపాది తులకు కోసం నష్ట పరిహార చెక్కులను ఆ భూముల యజమానులకు ?25,90,87,824/- రూపాయలను వడ్డీతో సహా నష్టపరిహారం రూపంలో అందజేయడం జరిగిందన్నారు ఇందులో భాగంగా శనివారం ఐదుగురు రైతులకు నష్టపరి హారాన్ని అందచేయటం జరిగిందని తెలిపారు. మిగిలిన రైతులకి నష్టపరిహారాన్ని రానున్న 3,4 రోజులలో మండల వారీగా అందజేయడం జరుగుతుందని చెప్పారు. కొత్తగా భూములు ఇచ్చిన వారికి రానున్న 15 రోజులో నష్టపరిహారాన్ని అధికారులు అందజేస్తారనికడ పిడి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, కుప్పం అభివృద్ధికి ఇది ఒక సరికొత్త మైలురాయి. భూమి ఇచ్చిన రైతులకు న్యాయం చేయడమే కాక, వారి నమ్మకాన్ని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి కుప్పం ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ నష్టపరిహార చెక్కులను కడ కార్యాలయంలో పొలిటికల్ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఏపిఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, ఆర్డీఓ కె. శ్రీనివాసులు రాజు, డాక్టర్ సురేష్ బాబు, చేతుల మీదుగా అందజేశారు. కడ అడ్వైసరీ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, రామచంద్ర , వెంకటేష్, సతీష్, రఘుపతి , సుగుణమ్మ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనసేన నుంచి వినుత బహిష్కరణ



**తిరుపతి-సూర్య వాస్తవం, జూలై 12 :**శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్ చార్జీ వినూత కోట ను జనసేన పార్టీ నుంచి బహిష్కరించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ లు తెలిపారు. కొద్దికాలంగా పార్టీ కార్యకలాపాలకు వినూత దూరంగా ఉన్నట్లు ఎమ్మెల్యే నివాసంలో శనివారం మధ్యాహ్నం జరిగిన మీడియా సమావేశంలో వారు చెప్పారు. చెన్నైలో వినూతపై హత్యా నేర అభియోగం నమోదు కావడంతో ఆమెను పార్టీ నుంచి బహిష్కరించినట్లు వారు చెప్పారు. పార్టీ విధివిధానలకు, క్రశిక్షణకు ఎవరైనా భిన్నంగా నడుచుకుంటే బహిష్కరణకు గురికావడం తథ్యమని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పలుసార్లు హెచ్చించారని వారు తెలిపారు. ఎవరైనా పార్టీ గీత దాటితే బహిష్కరణ తప్పదని వినూత కోట విషయంలో నిరూపమైందని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రాజారెడ్డి, రాజేష్ ఆచ్చారి,బాబ్జి, పార్ధసారథి తదితరులు పాల్గొన్నారు.

## 13న గ్రామ సచివాలయ ఏఎన్‌ఎంలకు రీకౌన్సెలింగ్

**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం, జులై 12 :** ఉమ్మడి జిల్లాలో వివిధ గ్రామ సచివాలయాలలో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న వారికి గత 30న జరిగిన బదిలీల కౌన్సిలింగ్ ను రద్దుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి తిరిగి రికౌన్సెలింగ్ ఆదివారం (13/07/2025) ఉదయం నుంచి సచివాలయ ఏఎన్ఎంలకు ఆన్ లైన్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి వారి సీనియారిటీ ప్రకారం స్థానాలను వారు కోరుకొనే సచివాలయాలను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కావున ఉమ్మడి జిల్లాలో ఉన్న సచివాలయ ఏఎన్ఎంలు ఆయా పరిధిలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్థానిక డాక్టర్స్ తో పాటుగా ఆన్ లైన్ లో కౌన్సిలింగ్ కు తప్పక హాజరు కావాలని తెలిపారు.

## కలిగిరికొండలో శాంతి కల్యాణం

**కలిగిరికొండ -సూర్య వాస్తవం, జూలై 12 :** శ్రీ కలిగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో మండలాభిషేకం సందర్భంగా జూలై 13న ఉదయం 06.00 - 07.30 గం.ల వరకు పుణ్యాహం, పూర్ణాహుతి జరుగనుంది. అటు తర్వాత ఉదయం 07.55 - 08.20 గం.ల వరకు ఉత్సవమూర్తిగా కళావాహనం, స్నపన తిరుమంజనం, అలంకారం చేపడుతారు. ఉదయం 11.00 గం.లకు శాంతి కల్యాణం వైభవంగా జరుగనుంది. ఉత్సవ మూర్తులను ముస్తాబు చేసి మేళతాళాల నడుమ కల్యాణ వేదికపైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారు ఆశీనులుకానున్నారు. పండితుల మంత్రోచ్చరణలు, భక్తుల గోవిందనామ స్మరణలతో ఆలయం భక్తి పారవశ్యంతో నిండిపోనుంది. మాంగల్యధారణ, ముత్యాల తలంబ్రాల క్రతువులను భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు.

# అప్పలాయగుంటలో వైభవంగా పుష్పయాగం



**అప్పలాయగుంట-సూర్య వాస్తవం, జూలై 12 :**శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం పుష్పయాగం వైభవంగా జరిగింది. ఈ ఆలయంలో జూన్ 07 నుండి 15వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. నిత్యకైంకర్యాల్లో గానీ, బ్రహ్మోత్సవాల్లో గానీ, అర్చక పరిచారకుల వల్ల, అధికారుల వల్ల, భక్తుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటిని నివత్తి చేసుకునేందుకు పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారికి స్నపనతిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. ముందుగా పుష్పయాగం కోసం వినియోగించే పుష్పాలను ఆలయంలో మూలమూర్తి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత ఆలయ ప్రదక్షిణగా వెళ్లి మాడ వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారిని కొలువు తీర్చారు. మధ్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 5 గంటల వరకు అర్చకుల వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. తులసి, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు వంటి 12 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో పుష్పయాగం నిర్వహించారు. ఒక టన్ను పుష్పాలను ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి టిటిడి సరఫరా చేసింది. ఆద్యంతం శోభాయమానంగా సాగిన ఈ పుష్పయాగ మహోత్సవాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. ఆ తరువాత వీధి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ‘కూలీ’తో భయం లేదు..
# ఎన్టీఆర్ ఫ్యాన్స్ ధీమా!

-ఎన్టీఆర్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతున్న ‘వార్ 2’ సినిమా షూటింగ్ పూర్తి అయింది. ఎప్పుడో షూటింగ్ పూర్తి కావాల్సి ఉన్నా, హృతిక్ రోషన్ కాలికి గాయం కావడంతో వాయిదా పడుతూ వచ్చింది.



ఎన్టీఆర్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతున్న ‘వార్ 2’ సినిమా షూటింగ్ పూర్తి అయింది. ఎప్పుడో షూటింగ్ పూర్తి కావాల్సి ఉన్నా, హృతిక్ రోషన్ కాలికి గాయం కావడంతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు వార్ 2 షూటింగ్ పూర్తి అయిందని, గుమ్మడి కాయ కొట్టేశారు అని ఎన్టీఆర్ స్వయంగా ప్రకటించాడు. వార్ 2 సినిమా షూటింగ్ పూర్తి కావడంతో ప్రస్తుతం విడుదలకు సంబంధించిన హడావుడి మొదలైంది. నార్త్ ఇండియాలో మెల్ల మెల్లగా వార్ 2 సినిమా ప్రమోషన్స్‌ను దర్శకుడు అయాన్ ముఖర్జీ, యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ వారు మొదలు పెట్టేందుకు గాను సిద్ధం అవుతున్నారని తెలుస్తోంది. సినిమా విడుదలకు ఇంకా నాలుగు వారాల సమయం ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ స్పీడ్ పెంచాలని భావిస్తున్నారు. వార్ 2 సినిమాకు పోటీగా అదే రోజున సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన ‘కూలీ’ సినిమా విడుదల కాబోతుంది. ఈ రెండు సినిమాలు ఆగస్టు 14న దేశ వ్యాప్తంగా విడుదల కాబోతున్నాయి. కూలీ సినిమా సౌత్‌లో రూపొందినా సినిమాకు ఉన్న బజ్ నేపథ్యంలో నార్త్ ఇండియాలోనూ భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఇక వార్ 2 సినిమా హిందీలో రూపొందినా కూడా ఎన్టీఆర్ నటించడం వల్ల తెలుగు, తమిళ్ ఇతర సౌత్ భాషల్లో భారీ ఎత్తున విడుదల చేసేందుకు గాను ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొత్తానికి వార్ 2 తో పాటు కూలీ సినిమాలు నార్త్ ఇండియా, సౌత్ ఇండియాలో భారీ ఎత్తున విడుదల కావడం కన్ఫర్మ్ అని బాక్సాఫీస్ వర్గాల వారు చెబుతున్నారు. ఈ రెండు సినిమాల్లో ఏది పై చేయి సాధిస్తుందా అనే ఆసక్తి అందరిలోనూ ఉంది. వార్ 2 లో హృతిక్ రోషన్ నటించిన కారణంగా నార్త్ ఇండియాలో ముఖ్యంగా హిందీ సినిమాలు ఆడే రాష్ట్రాల్లో ఎలాంటి ఢోకా లేదు. ఇక ఎన్టీఆర్ ఉన్న కారణంగా తెలుగు రాష్ట్రాల్లో వార్ 2 ముందు ఏ సినిమా నిలబడే అవకాశం లేదని నందమూరి అభిమానులు చాలా ధీమాతో ఉన్నారు. వార్ 2 సినిమాతో పోల్చితే కూలీ సినిమా కచ్చితంగా తెలుగు రాష్ట్రాల్లో వెనకపడటం ఖాయం అనే అభిప్రాయంను ఫ్యాన్స్‌తో పాటు, బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో కూలీ సినిమాతో పోల్చితే వార్ 2 సినిమా చాలా వెనుక ఉండే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయం. వార్ 2 సినిమాను తెలుగులో పంపిణీ చేసే బాధ్యతలను సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో నాగ వంశీ తీసుకున్న విషయం తెల్సిందే. ఆయన వార్ 2 ను భారీ ఎత్తున విడుదల చేయాలని థియేట్రికల్ ఒప్పందాలు చేసుకున్నాడు. వార్ 2 సినిమా కంటే ముందు ఆయన నిర్మించిన కింగ్డమ్ సినిమా విడుదల కాబోతుంది. ఆ సినిమాలో విజయ్ దేవరకొండ హీరోగా నటించడం తో తెలుగు రాష్ట్రాల్లో భారీ అంచనాలు ఉన్నాయి. సడన్‌గా రెండు వారాల గ్యాప్‌తో విడుదల తేదీని ప్రకటించడంతో ప్రమోషన్ కార్యక్రమాలకు ఎక్కువ సమయం లేకుండా పోయింది. అందుకే కింగ్డమ్ యూనిట్ సభ్యులంతా ప్రమోషన్‌తో బిజీ కాబోతున్నారు. ఈ సమయంలో వారు వార్ 2 సినిమా ప్రమోషన్‌ను పక్కన పెడుతున్నట్లు టాక్ అప్పటి వరకు వార్ 2 సినిమా ప్రమోషన్స్‌ను పక్కన పెట్టనున్నారు. ఎప్పుడైతే కింగ్డమ్ సినిమా విడుదల అవుతోందో వెంటనే వార్ 2 సినిమా ప్రమోషన్స్ షురూ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కూలీ సినిమా ప్రమోషన్స్ ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. తమిళ్‌లో మాత్రమే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో సినిమాను ప్రమోట్ చేస్తున్నారు. అందుకే ఇతర రాష్ట్రాల్లో కూలీ ముందు వార్ 2 నిలవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కానీ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం వార్ 2 సినిమా ఆధిపత్యం క్లీయర్‌గా కనిపించబోతుందని ఎన్టీఆర్ ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు.



# విశ్వంభర వీఎఫ్ఎక్స్.. చిరు సలహా ఇచ్చారట!

-అయితే ఇప్పటికే పలుమార్లు సినిమా విడుదల వాయిదా పడడంతో తొలుత దీనిపై ఓ సలహా ఇచ్చారంట

మెగాస్టార్ చిరంజీవి లీడ్‌లో నటిస్తున్న సోసియో ఫాంటసీ విశ్వంభర సినిమా డిలే అవుతూ వస్తోంది. అయితే చాలా కాలం తర్వాత మెగాస్టార్ ఫాంటసీ జానర్‌లో చేస్తుండడంతో ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ ఎన్నో రోజుల నుంచి ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. బింబిసార ఫేమ్ వశిష్ట మల్లిడి ఈ సినిమాకు దర్శకుడిగా వ్యవహరించారు. ఈ సినిమాలో భారీ స్థాయిలో గ్రాఫిక్స్, హై విజువల్స్ ఉండడంతో సినిమా ఆలస్యం అవుతోంది. ఇప్పటికే పలుమార్లు సినిమా వాయిదా పడింది. కొత్త రిలీజ్ డేట్ మేకర్స్ ఇంకా ప్రకటించలేదు. దీని విడుదలపై ఇంకా ఒక క్లారిటీ రాలేదు. అయితే ఇప్పుడు మెగా ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్. తాజాగా విశ్వంభం వీఎఫ్ ఎక్స్, గ్రాఫిక్స్ పనులు పూర్తైనట్లు తెలుస్తోంది. హీరో చిరంజీవి కూడా స్వయంగా సినిమా ఫైనల్ కట్ ను చూశారట. వీఎఫ్ ఎక్ క్వాలిటీ చూసి అద్భుతంగా ఉందని, ఔట్ పుట్ హాలీవుడ్ రేంజ్ లో ఉందని చిరు మూవీ టీమ్ ను అభినం దించినట్లు తెలిసింది. గ్రాఫిక్స్ విషయంలో ఆయన ఫుల్ సంతృప్తి చెందినట్లు సమాచారం. అలాగే సినిమా విడుదలకు కూడా చిరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. అయితే ఇప్పటికే పలుమార్లు సినిమా విడుదల వాయిదా పడడంతో తొలుత దీనిపై ఓ సలహా ఇచ్చారంట. గ్రాఫిక్స్, విజువల్స్ పనులు పూర్తయ్యే వరకు రిలీజ్ డేట్ ప్రకటించ వద్దని మేకర్స్ కు చెప్పారని తెలుస్తోంది. ఇప్పుడు విజువల్స్ పనులు పూర్తి కావడం వల్ల మెగాస్టార్ రిలీజ్ డేట్ కు ఓకే చెప్పారంట. దీంతో మేకర్స్ కూడా కొత్త రిలీజ్ తేదీ సెర్చింగ్ లో ఉన్నారట. కాగా విశ్వంభర గ్రాఫిక్స్ పనులు ఫేమస్ సంస్థ బాధ్యతలు చూస్తున్నట్లు తెలిసింది. అయితే సినిమా భారీ స్థాయిలో తెరకెక్కుతుండడంతో వీఎఫ్ ఎక్స్ కు ఎక్కువ సమయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే గతంలో మేకర్స్ రిలీజ్ చేసిన వీడియో గ్లింప్స్ మిస్ ఫైర్ అయిన సంగతి తెలిసిందే. అందుకే ఆలస్యం అయినా ప్రేక్ష కులకు నాణ్యమైన ఔట్ పుట్ ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో మేకర్స్ ఉన్నారు. ఇక ఇటీవల సినిమా నుంచి ఓ పాట కూడా రిలీజ్ చేశారు. ఈ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ త్రిష, మృణాల్ ఠాకూర్, అషికా రంగనాథ్ ఆయా పాత్రల్లో నటిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై వంశీ, విక్రమ్, ప్రమోద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు కెరీర్‌లో జగదేకవీరుడు అతిలోకసుందరి, అంజి తర్వాత ఫాంటసీ జానర్లో వస్తున్న సినిమా ఇది.



# ‘డ్యూక్స్’..బంతితో ఆట కాదు..
# బంతే ఆటగాళ్లతో ఆడుకుంటోంది...



మూడో టెస్టులో శుక్రవారం భారత్ బౌలింగ్‌లో 63 బంతులకే బంతిని మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత 40 బంతులు పడ్డాయో లేదో మరోసారి ఫిర్యాదు. లీడ్స్ మైదానంలో ఇంగ్లండ్‌తో తొలి టెస్టు.. హైదరాబాదీ పేసర్ మొహమ్మద్ సిరాజ్ బంతి షేప్ దెబ్బతినడంపై అంపైర్‌ను సంప్రదించాడు. టీమ్‌ఇండియా వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ కూడా అదే సమయంలో అంపైర్ దగ్గరకు వెళ్లాడు. అంపైర్ గేజ్ మీటర్‌తో చూసి బంతి బాగానే ఉందని చెప్పాడు.. దీంతో పంత్‌కు కోపమొచ్చింది.. బంతిని అసహనంతో విసిరేశాడు. దీనిపై మంద లింపునకు కూడా గురయ్యాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో రెండో టెస్టు.. బంతి ఎంత త్వరగా మార్చితే అంత త్వరగా బౌలర్లకు వికెట్లు..! ఇప్పుడు ప్రఖ్యాత లార్డ్స్‌లో మూడో టెస్టు.. ఈ మ్యాచ్ లోనూ బంతి త్వరగా దెబ్బతింటూ ఉండడంతో బౌలర్లు తరచూ అంపైర్ల వద్దకు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నారు. దీంతో అంపైర్లు గేజ్ మీటర్ తో బంతి పరిస్థితి ఎలా ఉందో చూడాల్సి వస్తోంది. వారికి అంపైరింగ్ కంటే ఈ పనే ఎక్కువైంది. క్రికెట్ ప్రపంచకప్ కు క్వాలిఫై.. ఇటలీ విచిత్రం కూకాబుర్రా.. ఆస్ట్రేలియాలో టెస్టులకు వాడే బంతి..! అదే ఇంగ్లండ్‌లో అయితే ‘డ్యూక్స్’ బంతిని వాడుతుంటారు. అయితే, ఈ బంతి త్వరగా షేప్ ఔట్ అవుతోంది.

అసలే పేస్ పిచ్‌లు. బంతి సాఫ్ట్ అయిపోతే బ్యాట్స్‌మెన్ ఆడేసు కుంటారు. అందుకనే బౌలర్లు బంతిని అంపైర్ల వద్దకు తీసుకెళ్లి చెకింగ్ చేయమని అడుగు తున్నారు. ఇదో పెద్ద పంచాయితీ అయి పోయింది. మూడో టెస్టులో శుక్రవారం భారత్ బౌలింగ్‌లో 63 బంతులకే బంతిని మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత 40 బంతులు పడ్డాయో లేదో మరోసారి ఫిర్యాదు. దీంతో మార్చాల్సి వచ్చింది. ఈ సమస్య తొలి రెండు టెస్టుల కంటే లార్డ్స్ టెస్టులో ఎక్కువగా ఉంది. టెస్టులకు ఈ డ్యూక్స్ బంతి సరైనదేనా? అనే ప్రశ్నలు వస్తున్నాయి. బంతి షేప్ త్వరగా మారుతోందని, బౌలర్లకు కష్టం అవుతోందని టీమ్ ఇండియా కెప్టెన్ గిల్, డ్యూక్స్ బంతిపై ఈ స్థాయిలో విమర్శలు సరికాదని ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ వ్యాఖ్యానించాడు. పరిష్కారం చూడాలని కోరాడు. మరి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఏం చేస్తుందో? డ్యూక్స్ బంతితో 80 ఓవర్లు కాదు.. 50–60 ఓవర్లు వేయించాలని, అదొక మధ్యే మార్గం అని మాజీలు సలహా ఇస్తుండగా, బంతిని తప్పుబట్టడం కాదు.. కొత్త నిబంధనలు తీసుకురావాలని డ్యూక్స్ ప్రతినిధి దిలీప్ పేర్కొన్నాడు.

# ఇండియాలో
# 2026 టి20 వరల్డ్‌కప్..

- అర్హతకు ఒక్క విజయం దూరంలో కొత్త జట్టు వచ్చే ఏడాది భారత్‌లో జరగనున్న టి20 ప్రపంచ కప్‌లో ఓ కొత్త జట్టును చూస్తామా?.. అది కూడా ఎన్నడూ చూడని జట్టును చూస్తామా..?




ఇప్పటివరకు యూరప్‌లో క్రికెట్ కేవలం ఇంగ్లండ్, దాని పక్కన ఉండే ఐర్లాండ్, స్కాట్లాండ్‌లకే పరిమితం అయింది. నెదర్లాండ్స్ వంటి జట్లు ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్నాయి. యూరప్‌లోనే ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, ఇటలీ వంటి పెద్ద దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలు ఉన్నప్పటికీ ప్రపంచ కప్‌లో పోటీ పడే స్థాయికి ఎదగలేదు. అలాంటిది ఇటలీ ఏకంగా ఇండియాలో జరిగే టి20 ప్రపంచ కప్‌నకు అర్హత సాధిస్తే అది పెద్ద సంచలనమే. వచ్చే ఏడాది భారత్‌లో జరగనున్న టి20 ప్రపంచ కప్‌లో ఓ కొత్త జట్టును చూస్తామా?.. అది కూడా ఎన్నడూ చూడని జట్టును చూస్తామా..? పరిస్థితుల ప్రకారం కాస్త దీనికి అవకాశాలు ఉన్నట్లుగానే కనిపిస్తోంది. టీమ్ ఇండియా టి20 ప్రపంచ కప్ డిఫెండింగ్ చాంపియన్ అనే సంగతి తెలిసిందే. గత ఏడాది అమెరికా, కరీబియన్ దీవుల్లో జరిగిన టి20 ప్రపంచ కప్ ను టీమ్ ఇండియా గెలుచుకున్న సంగతి తెలిసిందే. అంటే.. మన దేశంలో వచ్చే ఏడాది జరిగే టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ గా ఆడనుంది. భారత్‌తో పాటు శ్రీలంక కూడా ఈ టి20 ప్రపంచ కప్‌నకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఇటలీ విచిత్రం 2026లో జరిగే ఈ ప్రపంచ కప్‌లో ఎన్నడూ చూడని ఓ కొత్త జట్టును చూస్తామనిపిస్తోంది. తాజాగా ప్రపంచ కప్ కోసం క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. యూరప్ రీజియన్ గ్రూప్ మ్యాచ్‌లో ఇటలీ.. కొద్దిగా పేరున్న స్కాట్లాండ్ జట్టును 12 పరుగుల తేడాతో ఓడించింది. తద్వారా ప్రపంచ కప్ క్వాలిఫయింగ్‌కు కాస్త దగ్గరైంది. ఈ గ్రూప్‌లో ఇటలీ మూడు మ్యాచ్‌లు ఆడి రెండు గెలిచింది. ఒకదాంట్లో ఫలితం రాలేదు. దీంతో గ్రూప్ టాపర్‌గా ఉంది. స్కాట్లాండ్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇటలీకి ఓపెనర్ ఎమిలియో గే 21 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించి శుభారంభం అందించాడు. హ్యారీ మానెంటి (38 బంతుల్లో 38), గ్రాంట్ స్టీవర్ట్ (27 బంతుల్లో 44) రాణించారు. 168 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో స్కాట్లాండ్ ఓపెనర్ జార్జ్ మున్సే (61 బంతుల్లో 72 పరుగులు) ఇన్నింగ్స్ గెలిపించేదిగా కనిపించింది. మానెంటి ఐదు వికెట్లు తీయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 155/5 వద్ద ఆగిపోయింది. ఇటలీ జట్టుకు ఆస్ట్రేలియా మాజీ టెస్ట్ ఓపెనర్ జో బర్న్స్ కెప్టెన్ కావడం విశేషం. శుక్రవారం జరిగే మ్యాచ్‌లో ఇటలీ.. నెదర్లాండ్స్‌తో తలపడుతుంది. ఇది గ్రూప్‌లో చివరి మ్యాచ్. నెదర్లాండ్స్ కూడా కాస్త పేరున్నదే. ఈ జట్టులోనే మన విజయవాడ యువకుడు తేజ నిడమానూరు ఉన్నాడు. ఇటలీ–నెదర్లాండ్స్ తలపడేది గ్రూప్ లో చివరి మ్యాచ్. ఇందులో గనుక ఇటలీ గెలిస్తే 2026 టి20 ప్రపంచ కప్‌నకు అర్హత సాధిస్తుంది.

# యువత ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

- ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- అంబికా ఫౌండేషన్ సేవలు అభినందనీయం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- ఉపాధి కల్పనే లక్ష్యం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ
- మెగా జాబ్ మేళాకు భారీ స్పందన




**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం , జూలై 12:** చదువుకున్న నిరుద్యోగ యువకులు ఆత్మవిశ్వాసంతో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి . ఐఏఎస్ తెలిపారు. శనివారం ఉదయం అనంతపురం పార్లమెంట్ సభ్యులు, ఓబీసీ, కేంద్ర సిల్క్ బోర్డ్, లేబర్, టెక్స్టైల్స్ మరియు నైపుణ్యాభివృద్ధి కమిటీ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అంబికా ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని పట్టణ శివారు ప్రాంతంలోని ఆర్. కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ .వి .ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅర్హులైన నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు పొంది ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అలాగే మంచి లక్ష్యాలతో తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు ఎదిగి ఆర్థికప్రగతిసాధించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ యువతకు ఎంతో మార్గదర్శకంగా నిలిచారని అంబికా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు ఈరోజు మెగా జాబ్ మేళా జరపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ప్రాంతం అనంతపురం జిల్లా మూడవ స్థానంలో ఉందన్నారు. జిల్లాలోని ఎంతోమంది నిరుద్యోగ యువత ఉపాధి కోసంప్రయత్నం చేసుకుంటారని అలాంటి వారికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతు ందన్నారు. దాదాపు 25 పైగా వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధుల సహకారంతో అంబికా ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ఎంతో అభినందనీయ మన్నారుయువతకు తమవంతుగా ప్రోత్సహిస్తున్న అంబికా ఫౌండేషన్ నిర్వాహకులను కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా తపన పడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయ కమని కలెక్టర్ తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిపే విధంగా స్వర్ణాంధ్ర విజన్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఇందులో అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని వాటి అమలుకు కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ విజన్ లో భాగంగా యువతకు కూడా ఉద్యోగ, ఉపాధి కల్పనతో పాటు ఆర్థిక అభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్రవిజన్ ముఖ్య లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.

వచ్చిన అవకాశాలపై ఈరోజు హాజరైన నిరుద్యోగ యువత అలసత్వం ప్రదర్శిం చకుండా ఉపాధి ఉద్యోగ అవకాశాలను పొందాలన్నారు. ఉద్యోగ భద్రత ఉన్నప్పుడే సమాజంలో గౌరవం పొందవచ్చునని కలెక్టర్ సూచించారు. ఈ మెగా జాబ్ మేళాలో ఎక్కడ అవకాశం ఉన్నా కూడా ఆ ప్రాంతాలకు వెళ్లి అక్కడ కష్టపడి ,ఇష్టపడి పనిచేసి ఆయాసంస్థలయాజమాన్యాలకు మంచి పేరు తీసుకొని వచ్చేవిధంగాకృషిచేయాలనికలెక్టర్ తెలిపారు. ఈరోజు అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల తో పాటు చిత్తూరు, కర్నూలు తదితర ప్రాంతాల నుంచి మెగా జాబ్ మేళాలో పాల్గొనడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వివిధ ప్రాజెక్టుల స్థాపన కొరకు భూ సేకరణ పనులు జరుగుతున్నాయని తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలు సులభతరంగా ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఉన్న ఈ పరిశ్రమలలో ఉద్యోగాలకు ఎంపికై మంచి భవిష్యత్తు పొందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షిస్తూ నిరుద్యోగ యువతకు "ఆల్ ద బెస్ట్ " అని తన శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ....యువతకు ఉపాధి కల్పనే ముఖ్య లక్ష్యమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిరుద్యోగులను ఆదుకునే విధంగా అనేక పథకాలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని భావించి ప్రధాని నరేంద్ర మోది నేతృత్వంలో యువతను అనేక విధాలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఎంపీ తెలిపారు. అలాగే రాష్ట్రంలో అర్హులైన ప్రతి యువతకు నైపుణ్య అభివృద్ధి సంస్థద్వారాఉపాధిఅవకాశాలు కల్పించి సమాజంలో గుర్తింపు ఉండే విధంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా స్వర్ణాంధ్ర 20 47 విజన్ కు స్ఫూర్తిగా భవిష్యత్తులో అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలు రూపొందించుకొని వాటి అమలుకు కృషి చేస్తామని ఎంపీ తెలిపారు. హైదరాబాద్ నగరం ను ప్రపంచ స్థాయిలో హైటెక్ సిటీగా గుర్తింపు తెచ్చారని తెలుగుజాతి గర్వపడే విధంగాముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వ భాగంగాఅనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.అంబికా ఫౌండేషన్ అభివృద్ధి పథంలో ముందుకు సాగిపోతూనే యువతకు ఉపాధి కల్పించాలని ధ్యేయంతో వివిధ కంపెనీల సహకారంతో నేటి మెగా జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ జాబ్ మేళా కు సంబంధించి ఆన్లైన్ ద్వారా సుమారు 1600 మంది దరఖాస్తు చేసుకున్నారని, ప్రస్తుతం 2000 దాకా వచ్చిన అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. 2009 సం" లో అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు అంబికా ఫౌండేషన్ స్థాపించి ఇప్పటివరకు విద్యా, క్రీడాభివృద్ధి,వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో కూడా వీలైనంతగా ఫౌండేషన్ ద్వారా వివిధ కార్యక్రమాలను నిర్వహించడంజరిగిందన్నారు. తొలిసారి నిర్వహించిన జాబ్ మేళాలో 200 మంది దాకా నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు అంబికా ఫౌండేషన్ ద్వారా కల్పించామని ఈరోజు రెండవ దశలో నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం తనకెంతో ఆనందంగా ఉందని ఇంత పెద్ద ఎత్తున స్పందన లభించడం గొప్ప విషయం అన్నారు. గత ఎన్నికల సమయంలో తాను యువతను ప్రోత్సహిస్తాననిమాట ఇచ్చానని దానికి అనుగుణంగానే ఈరోజు ప్రముఖకంపెనీలప్రతినిధులతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అంబికా ఫౌండేషన్ దినదినాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న వారందరికీ ఎంపి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మెగా జాబ్ మేళాలో వందలాదిమంది నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తనయుడు డా.జి.వి.వీక్షిత్ మాజీ నగర మేయర్ స్వరూప, ప్రముఖ న్యాయవాది పరిటాల శైలజ వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో ఎమ్మెల్యే కందికుంట

**కదిరి–సూర్య వాస్తవం, జూలై 12 :**రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కానున్న సందర్భంగా కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్య క్రమానికి శ్రీకారం చుట్టి ఏడవ రోజు కానున్న సందర్భంగా శనివారం 18వ వార్డులో ఇంటింటికి కరపత్రాలను పంచిపెడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల పట్టిక లను, కరపత్రాల రూపంలో గడప గడపకు వెళ్లి సమాచారాలను తెలుసుకొని సమస్యల పరిష్కారం కొరకు అధికారులచే పరిష్కారాల కొరకు ఆదేశాలను జారీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు మెరుగుపడుతూ సమస్యల పరిష్కార మార్గానికి నడుం బిగించి ఇచ్చిన హామీలకు కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలియజేశారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి వ్యత్యాసం



ప్రజల్లో సంతోషభవాన్ని వ్యక్తపరస్తున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను ఇదివరకే మాట తప్పకుండా పూర్తి చేస్తామని, రానున్న కాలంలో మరింత వేగవంతంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రూపొందుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కేఎస్ దిల్షాద్ నిషా బహావుద్దిన్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలాం బీడీ ఇస్మాయిల్, మున్సిపల్ కౌన్సిలర్లు సిఏ ఇస్మాయిల్, మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు , మాజీ కౌన్సిలర్ తజ్ముల్, ఉట్టి ఓం ప్రకాష్, బండారు మురళి, సిరి బాబయ్య, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సిఏ ఫారుక్ ఆల్ఫా ఇర్ఫాన్, జీ నూర్, పఠాన్ బాబ్జాన్ జాఫర్ వలి, నజురుల, ప్లే వుడ్ హితయతుల్లా, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ, దేవాదాయ శాఖ సమన్వయ సమావేశం

**తిరుమల–సూర్య వాస్తవం, జూలై 12 :** ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ గౌరవ మంత్రివర్యులు అనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో జె. శ్యామలరావు, దేవాదాయ శాఖ కార్యదర్శి వినయ్ చంద్ కలిసి దేవాదాయ శాఖ, టీటీడీ మధ్య పెండింగ్‌లో ఉన్న సంయుక్త అంశాలపై శనివారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో వీం బ్రహ్మం, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ కూడా పాల్గొన్నారు.కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధుల విడుదల, శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మిస్తున్న ఆలయాల వివరాలు, ఆలయాల పునరుద్ధరణ, పరిరక్షణ, వాటి పురోగతి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో టీటీడీ చీఫ్ ఇంజినీర్ శ్రీ సత్య నారాయణ, దేవాదాయ శాఖ ఉపకార్యదర్శి శ్రీ సుధాకర్ రావు, ఏపీ దేవాదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీ జి.వి.ఆర్. శేఖర్, పలువురు టీటీడీ మరియు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఆర్‌పి లతాపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి : సిపిఐ డిమాండ్

- కోటి రూపాయల మహిళల డబ్బు స్కామ్ లో భాగస్వాములైన బ్యాంక్ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి- పి మురళి
- డ్వాక్రా మహిళలకు సొమ్ము రికవరీ చేయాలి:బాధ్యులపై ఆర్ఆర్ యాక్ట్ ను పెట్టాలి

**తిరుపతి–సూర్య వాస్తవం, జూలై 12 :** తిరుపతి కార్పొరేషన్ పరిధిలో మూడవ డివిజన్లో తమిళ్ పాఠశాలలో 33 డ్వాక్రా సంఘాల మహిళలు గత ఆరు నెలల కాలంగా వారు బ్యాంకుకు చెల్లించిన డబ్బులు బ్యాంకు అధికారులతో కలిసి ఆర్పి లతా దాదాపుగా కోటీ రూపాయల నిధులను దుర్వినియోగం చేసిందని ఇది తిరుపతి వెలుగు చరిత్రలో అతిపెద్ద స్కామ్ అని దీనిలో భాగస్వాములైన అందరిపై తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. మూడవ డివిజన్ పరిధిలో తమిళ్ పాఠశాల వద్ద ఆర్పీ లతాను 33 డ్వాక్రా సంఘాల మహిళలు కలిసి ఆమె చేసిన అవినీతిపై నిలదీయడం జరిగింది ఆమె సరైన సమాధానం చెప్పకపోవడంతో సిపిఐ నాయకులు జిల్లా కార్యదర్శి మురళి నగర కార్యదర్శి విశ్వనాథ్ ఏఐటియుసి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి సిహెచ్ శివకుమార్ లు వెళ్లి మహిళలకు అండగా నిలబడటం జరిగింది వివరాలను లెక్కలను పరిశీలన చేయగా ఆర్పి లతాతో పాటు బ్యాంకు అధికారుల పాత్ర చాలా ఎక్కువగా ఉందని వెలుగు అధికారులు కూడా పర్యవేక్షణ లేకుండా స్వేచ్ఛగా వదిలివేయడం సరైనది కాదని ఇందులో వెలుగు అధికారుల ప్రమేయం ఎంత ఉందో బ్యాంకు అధికారుల ప్రమేయం ఎంత ఉందో ఆర్పి లతా యొక్క పాత్ర ఎంత అన్నది నిజ నిర్ధారణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆర్పి లతా పై క్రిమినల్ కేసు వెంటనే నమోదు చేయాలని350 మంది డ్వాక్రా మహిళల డబ్బులు రికవరీకి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి ఎవరెవరి పాత్ర ఉందో వారందరి దగ్గర నుండి ఆర్ఆర్ యాక్ట్ పెట్టి రికవరీ చేయాలని. డ్వాక్రా మహిళలకు రక్షణగా నిలవాలని వారి సొమ్ముకు భద్రత కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలకు న్యాయం జరగాలని న్యాయం జరగని పక్షంలో సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )